Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, ఆగస్టు 22, 2026 | సంపుటి - 20 | సంచిక 324 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## సిఎం అమెరికా పర్యటన రద్దు

### లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ

తరువాయి 2లో



## ఎల్‌నినో సవాళ్లను
# సమష్టిగా ఎదుర్కొందాం

### సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి

**అక్టోబర్, నవంబర్ నెలలు అత్యంత కీలకం..**

**పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత రాకుండా చూడాలి**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల కష్టాలను తీర్చాలి**

**వర్క్‌షాపులో పలువురు మంత్రుల సూచన**

హైదరాబాద్ :

ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు.

తరువాయి 2లో



### పెల్లెట్ గన్ బాధితుడికి
# న్యాయం చేయాలి
### నిరసనకు దిగిన రాహుల గాంధీ

న్యూఢిల్లీ :
పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

తరువాయి 2లో

## కాకరేపుతున్న సురేఖ కూతురు
# సుష్మిత వ్యాఖ్యలు



**కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత**

**సిఎం సహా నేతలంతా చర్యలకు పట్టు**

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులి వ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు

2లో



### రాయదుర్గం భూముల వేలానికి
# తొలగిన అడ్డంకి

**కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకణ**

**హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన**

న్యూఢిలీ : రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం పక్రియలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వేలం పక్రియను సవాలు చేస్తూ జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏదైనా అభ్యంతరం ఉంటే హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ మోహన్ ఉన్నారు. దీంతో రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం కొనసాగించేందుకు

2లో

### ప్రయాణికులకు
# ఆర్టీసీ ఆఫర్

### రిటర్న్ టిక్కెట్ బుకింగ్‌పై పదిశాతం రాయితీ


హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ముందస్తు రిజర్వేషన్‌ను ప్రోత్సహిం చేందుకు ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను అందుబాటు లోకి తెచ్చింది. ప్రయాణికులు తమ రాకపోకల టికెట్లను ఒకేసారి బుక్ చేసుకోవడం ద్వారా తిరుగు ప్రయాణం టికెట్‌పై 10 శాతం తగ్గింపును పొందవచ్చు. దూరప్రాంతాలకు ప్రయాణించే వారికి, అలాగే వారాంతాల్లో కుటుంబంతో కలిసే వెళ్లేవారికి ఈ ఆఫర

తరువాయి 2లో

### తెలంగాణ ఫిరాయింపు
# ఎమ్మెల్యేల కేసు

**హైకోర్టులో ముగిసిన వాదనలు**

**16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు**




హైదరాబాద్ : తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని

2లో

### లండన్‌లో ఆక్స్‌ఫర్ యూనివర్సిటీని
# సందర్శించిన సిఎం

బ్రిటన్ : లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచంలోనే అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సీఎం ప్రతినిధి బృందంతో కలిసి పర్యటించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను కూడా ముఖ్యమంత్రి సందర్శించారు. ఆక్స్‌ఫర్డ్ అనుబంధ విద్యాసంస్థల్లోని నూతన సంస్థల్లో ఇది ఒకటి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాయా ట్యూడర్, ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీ తెలంగాణ ప్రతినిధి బృందాన్ని క్యాంపస్‌లో కలిశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి భారతదేశంతోనూ ప్రత్యేక అనుబంధం ఉందని.. మాజీ ప్రధానమంత్రి

2లో

# నేడు కేరళకు పవన్ కళ్యాణ్




**ఆయుర్వేద థెరఫీ చేయించుకోన్న డిప్యూటి సిఎం**

అమరావతి :
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. శనివారం కేరళకు వెళ్లనున్నారు. ఇటీవల ముంబైలో కుడి భుజానికి రొటేటర్ కఫ్ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయన.. వైద్యుల సూచన మేరకు తదుపరి చికిత్సలో భాగంగా కేరళలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు పవన్ కల్యాణ్‌కు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కొంతకాలం బహిరంగ కార్యక్రమాలకు, అధికారిక విధులకు దూరంగా ఉండాలని కూడా వైద్యులు సూచించినట్లు జనసేన కేంద్ర కార్యాలయం తెలిపింది. అయితే పాలనా బాధ్యతల నేపథ్యంలో ఆయన వారం రోజుల్లోనే క్యాంపు కార్యాలయానికి అందుబాటులోకి వచ్చారు. ఆ తర్వాత ముందుగా ఖరారైన ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు వరుసగా శాఖాపరమైన సమీక్షలు, పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో శస్త్రచికిత్స చేసిన కుడి భుజం ప్రాంతంలో వాపు పెరగడంతో పాటు తీవ్రమైన జ్వరం కూడా వచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

2లో

### అమరావతిలో వేగంగా
# సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు




### తూళ్లూరులో ఆలయ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి నానారయణ

అమరావతి : రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులను ఈనెల 29 నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీబాలకోటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు.

తరువాయి 2లో

# సిఎం అమెరికా పర్యటన రద్దు

యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది.పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

# పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

తొలుత రాహుల్ గాంధీ కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పె÷-లలెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.

# రాయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి

టీజీఐఐసీకి న్యాయపరమైన అడ్డంకులు తొలగినట్టయ్యాయి. రాయదుర్గం పాన్‌మక్తా ప్రాంతంలోని రెండు సర్వే నంబర్లలో సుమారు 11 ఎకరాల భూముల విక్రయానికి టీజీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో ఎకరాకు రూ. 175 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. ఈ వేలాన్ని సవాలు చేస్తూ ప్రణయ్ సింహారావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని, రక్షించాల్సిన భూములనే ఇప్పుడు వేలం వేస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. అయితే పిటిషనర్ కోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. కంచ గచ్చిబౌలి భూములకు, ప్రస్తుతం వేలం వేయనున్న భూములకు ఎలాంటి సంబంధం లేదని, అవి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. టీజీఐఐసీ నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అంతే కాదు తదుపరి పిటీషన్‌పై విచారణకు నిరాకరించింది.

# ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్

ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు , ప్రయాణికులను ఆకట్టుకునేందుకు సంస్థ ఈ ప్రత్యేక పథకాన్ని డిజైన్ చేసింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రయాణికులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ఉపయోగించి ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవలసి ఉంటుంది. వెళ్లేందుకు, తిరిగి రావడానికి ఒకేసారి టికెట్లను రిజర్వ్ చేసినప్పుడు మాత్రమే వర్తించే ఈ ఆఫర్ ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చులపై మంచి ఆదా చేసుకోవచ్చు. ప్రయాణ తేదీలను ముందుగానే ఎ÷-లాన్ చేసుకునే వారికి సీట్ల లభ్యత సమస్య లేకుండా, తక్కువ ధరలోనే టికెట్ దొరికే సౌకర్యం కలగడమే కాకుండా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునే వీలు కలుగుతుంది. టికెట్ల బుకింగ్‌కు సంబంధించిన సందేహాల నివారణకు లేదా సమాచారం కోసం సంస్థ హెల్ప్‌లైన్ నంబర్లు 040-69440000, 040-23450033 లను కూడా అందుబాటులో ఉంచింది. ప్రైవేట్ వాహన ప్రయాణాల కన్నా భద్రత, సౌకర్యం అధికంగా ఉండే ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. రాబోయే పండుగలు, సెలవుల సీజన్‌లో ప్రయాణించే వారు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా ఈ ముందస్తు బుకింగ్ 10 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ తీసుకుంటున్న ఈ చర్యకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

**అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ**

**విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ**

న్యూఢిలీ,ఆగస్ట్21 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్ప

**కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు: కొండా సురేఖ**

హైదరాబాద్,ఆగస్ట21 : కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. 'నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను'అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం.

# కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు

ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకోవాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనాయకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రితోనూ, మరికొందరు మంత్రులతోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం సమాచారం ఇచ్చారు.మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయం అని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆమె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. మంత్రి వివరణను పరిశీలించాక ఏం చేయాలో ఆలోచిస్తాం' అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. పార్టీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎవరికి వారు పలానా స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. టికెట్లు ఇవ్వడంలో సీడబ్ల్యూసీ, అధిష్ఠానానిదే తుది నిర్ణయం. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ప్రభుత్వంపై ఎందుకు వ్యాఖ్యలు చేశారు? ఆయన ఆవేదన ఏమిటి? అనేది అర్థం చేసుకున్నాం. ఆ నియోజకవర్గంలోని కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. నిషేధిత భూములకు సంబంధించిన 22ఏ పై భారాస అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పులను సరిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని వివరించారు.

# ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు. ల్గ÷తులను ఒకే పంటపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ ధరల్లో హెచ్చుతగ్గులు వచ్చినా రైతుకు నష్టం రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, వక్క, మిరియాలు వంటి అంతర పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు.్గ÷లంగాణను దేశంలోనే ఆయిల్‌పామ్ సాగులో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, రైతులకు లాభదాయకమైన వ్యవసాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉద్యాన రంగాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి తెలంగాణను పొరుగు రాష్ట్రాలకు దీటుగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ల్గ÷తుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుగానే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం తదితర అంశాలపై నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ఆరు నెలలుగా వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు రైతాంగ సమస్యలపై నిరంతరం చర్చిస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పశువులు, అటవీ జంతువులకు కూడా నీటి లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో కరువు పరిస్థితుల్లో గ్రామాల వెలుపల పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేసినట్లుగానే, అవసరమైతే అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు కూడా నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడుతూ అన్ని జీవులు సమానంగా జీవించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎల్‌నినో కాదు.. ఎల్‌నినో తాత వచ్చినా తెలంగాణ రైతులను నిలబెట్టగలిగే శక్తి రాష్ట్రానికి ఉండాలి' అనే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు కలిసి పనిచేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. 'ప్రతి గ్రామానికి నీటి బ్జడెట్ ? ప్రతి రైతుకు నీటి భద్రత ? ప్రతి ఎకరానికి వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం' అనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

# అమరావతిలో వేగంగా సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు

ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ఎ-లాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ సహకారంతో వందల ఏళ్లనాటి ఆలయాన్ని గ్రామస్థులు తిరిగి నిర్మిస్తున్నారు. శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ బాల కోటేశ్వర స్వామివార్ల ఆలయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. తుళ్లూరు శివాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. రాజధాని ల్యాండ్ పూలింగ్‌లో తుళ్లూరు రైతులు ఎంతగానో సహకరించారని తెలిపారు. రాజధాని రైతుల కుటుంబంలో తానూ ఒకడిగా ఉండి పూలింగ్ చేశానని చెప్పుకొచ్చారు.రైతుల త్యాగాలతో తిరిగి అమరావతి రాజధాని అయిందని మంత్రి అన్నారు. ఇదే ఆలయం నుంచి రైతులు న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్ర ప్రారంభించి విజయం సాధించారని చెప్పుకొచ్చారు. నాటి ప్రభుత్వంలో రైతులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టుల వారీగా భవనాలను పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా రాజధానిలో ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం స్పోర్ట్స్ సిటీ, రైల్వే వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు.15 రోజుల్లో సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవే కి కలిపే మూడో విడత నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలందరికీ మంత్రి నారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

# కల్తీకల్లు, ఆల్ప్రాజోమ్ నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం

## ఏకంగా రూ.6 కోట్ల విలువైన ఆస్తులను జప్తు

హైదారాబాద్,ఆగస్ట్21 : తెలంగాణలో కల్తీకల్లు, ఆల్ప్రాజోలం అక్రమ రవాణా నెట్‌వర్క్‌పై తెలంగాణ ఈగల్ ఫోర్స్ , బోధన్ పోలీసులు ఉమ్మడిగా విరుచుకుపడ్డారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించిన భారీ అంతర్రాష్ట్ర డ్రగ్ సిండికేట్‌ను మట్టుబెట్టడమే కాకుండా, డ్రగ్స్ వ్యాపారంతో అక్రమంగా సంపాదించిన ఏకంగా రూ.6 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 15 మంది కీలక నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డ్రగ్స్ ద్వారా వచ్చిన నల్లధనంతో కూడబెట్టిన ఆస్తులపై ఎన్డీపీఎస్ చట్టం సెక్షన్ 68(ఈ) ప్రకారం పోలీసులు చర్యలు చేపట్టారు. నిందితులకు చెందిన 9.06 ఎకరాల వ్యవసాయ భూమి, 1,370 చదరపు గజాల ప్లాట్లతో పాటు రవాణాకు ఉపయోగించిన వాహనాలు , మహారాష్ట్రలోని కెమికల్ ఫ్యాక్టరీని అధికారులు జప్తు చేశారు. ప్రభుత్వ లెక్కింపు ప్రకారం వీటి విలువ రూ.2.5 కోట్లు కాగా, ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ.6 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్, మెదక్ , సిద్ధిపేట జిల్లాల్లో కల్తీకల్లుకు ఆల్ప్రాజోలం కెమికల్ వినియోగిస్తున్నట్లు పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. నస్రుల్లాబాద్‌లో కల్తీకల్లు తాగి 68 మంది, గాంధారి ప్రాంతంలో 15 మంది తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఈ అంతర్రాష్ట్ర దందా వెలుగులోకి వచ్చింది. సిద్ధిపేటలో కల్తీకల్లుపై మూడు కేసులు నమోదు కాగా, జహీరాబాద్ లో నిఘా పెట్టి 750 గ్రాముల ఆల్ప్రాజోలం, రూ.7.50 లక్షల నగదుతో పాటు క్రెటా కారును అధికారులు సీజ్ చేశారు. బోధన్ పరిధిలో జరిపిన మెరుపు దాడిలో రూ.25 లక్షల విలువైన 2.5 కిలోల ఆల్ప్రాజోలం, ఒక కారు, రూ.25 లక్షల నగదు , 8 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ లభించిన కీలక ఆధారాల ఆధారంగా మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చేరుకున్న పోలీసులు 'సూర్య ప్రభ ఫార్మా కెమ్'ఫ్యాక్టరీపై దాడి చేశారు. అక్కడ అక్రమంగా తయారు చేస్తున్న 30 కిలోల ఆల్ప్రాజోలంతో పాటు రూ.12 లక్షల నగదు , సుమారు రూ.4 కోట్ల విలువైన కెమికల్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ఒక్క ఆపరేషన్‌లోనే 32.5 కిలోల ఆల్ప్రాజోలం నిల్వలను పోలీసులు రికవరీ చేశారు. డ్రగ్ వ్యాపారం చేస్తూ అక్రమ మార్గాల్లో ఆస్తులు కూడబెడితే ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని, వారి ఆస్తులన్నింటినీ సీజ్ చేస్తామని ఈగల్ ఫోర్స్ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## నేడు కేరళకు పవన్ కళ్యాణ్

ప్రస్తుతం వైద్యుల సలహా మేరకు భుజం పూర్తిస్థాయిలో కోలుకునేలా చికిత్స తీసుకోవాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే కేరళలోని ఆయుర్వేద వైద్యాలయంలో ప్రత్యేక ఆయుర్వేద థెరపీ చేయించుకోనున్నారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స, విశ్రాంతికి ప్రాధాన్యత ఇస్తూనే తన పాలనా బాధ్యతలను కొనసాగించేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నట్లు జనసేన కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## లండన్‌లో ఆక్స్‌ఫర్ యూనివర్సిటీని సందర్శించిన సిఎం

దివంగత ఇందిరా గాంధీ ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు ఇతర అధికారులు, ప్రతినిధులు ఉన్నారు.

## హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రం కోర్టు**

న్యూఢిల్లీ,ఆగస్ట్21 : హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్డ జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

## కారులో మహిళ మృతదేహం లభ్యం

**మృతురాలిని గోదావరిఖనికి చెందిన మానసగా గుర్తింపు**

హన్మకొండ,ఆగస్ట్20 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో కారులో మహిళ మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. బస్టాండ్ సమీపంలో రెండ్రోజులుగా పార్క్ చేసిన కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. కారు డిక్కీని ఓపెన్ చేయగా మహిళ మృతదేహం మూటకట్టి ఉంది. కారు నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. మృతురాలు గోదావరిఖనికి చెందిన మానస (33)గా గుర్తించారు. కారును మానస స్నేహితుడు వినోద్ అ÷-దదెకు తెచ్చినట్టు సమాచారం. దీంతో వినోద్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. 'కరీంనగర్‌లో గదిలో ఉన్నప్పుడు మానసకు ఫిట్స్ వచ్చాయి. ఫిట్స్, నోట్లో నుంచి నురగలు వచ్చి ఆమె చనిపోయింది. భయంతో మృతదేహాన్ని ఎల్కతుర్తి వద్ద కారులోనే వదిలి వెళ్లిపోయా' అని వినోద్ పోలీసులకు చెప్పినట్టు తెలుస్తోంది. కేసు నమోదు చేసిన ఎల్కతుర్తి పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. వినోద్ చెప్పిన విషయాలు నిర్ధరించుకునే పనిలో ఉన్నారు.

# కర్నాటక డిఫెన్స్ మద్యం సీజ్

హైదరాబాద్,ఆగస్ట్21 : నగరంలోని అమీర్‌పేట్‌లో కర్ణాటక డిఫెన్స్ లిక్కర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఆర్‌నగర్ ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద అనుమానాస్పదంగా మద్యం బాటిళ్లతో ఉన్న వ్యక్తిని పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని తనిఖీ చేయగా.. తొలుత నాలుగు కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు పట్టుబడ్డాయి. విచారణలో గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి మద్యం తీసుకున్నట్లు సదరు వ్యక్తి వెల్లడించాడు. దీంతో వెంటనే గోవర్ధన్ రెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించగా.. దాదాపు 51 కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం 55 కర్ణాటక మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు. కర్ణాటక నుంచి తక్కువ ధరకు డిఫెన్స్ మద్యం తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయాలు జరుపుతున్నట్లు విచారణలో బయటపడింది. ఒక్కో బాటిల్‌పై రూ.300 నుంచి రూ.500 వరకు లాభం పొందుతున్నట్లు తేలింది. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని పోలీసుల అంచనా. గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు అమీర్‌పేట్ ఎక్సైజ్ సీఐ బానోత్ పటేల్ వెల్లడించారు.

# కారులో తరలిస్తున్న 9కోట్ల నగదు స్వాధీనం

బెంగళూరు,ఆగస్ట్21 : కర్ణాటక రాజధాని బెంగళూరులో భారీగా నగదు పట్టుబడింది. కారులో తరలిస్తున్న సుమారు రూ.9 కోట్ల నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో దాడి చేసి ఈ నగదును పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బెంగళూరు నుంచి నగదును తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సమాచారం ఆధారంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కారులో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేశారు. నగదును తూత్తుకుడికి తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో సచిన్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# రాయదుర్గం భూములకు రికార్డు ధర

### వేలంలో ఎకరాకు 264 కోట్లకు అమ్మకం

హైదరాబాబాద్,ఆగస్ట్21 : నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శు క్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. వేలంలో కనీస ధర రూ.175 కోట్లు, డిపాజిట్ రూ.10కోట్లుగా టీజీఐఐసీ నిర్ణయించింది. బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ వేలంలో పాల్గొన్నారు. ఖరీదైన భూమి కావడంతో స్థిరాస్తి సంస్థలు పోటీపడి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్ఎన్ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని దక్కించుకుంది.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు

### సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

హైదరాబాద్,ఆగస్ట్20 : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుం దన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పు చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టిపెట్టాలని పరోక్షంగా సూచించారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదు, ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని పేర్కొన్నారు. తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిపెరుగుతుందన్నారు.

# తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

యాదాద్రిభువనగిరి,ఆగస్ట్21 : కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శు క్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు.

# దేశంలో భారీగా పెరిగిన చక్కెర ధరలు

### ఇథనాల్ ఉత్పత్తితో ధరలకు సంబంధం లేదన్న కేంద్రం
### ప్రి డయాబిటిస్ కారణం ధల ప్రభావం ఉండదన్న బీహార్ మంత్రి



న్యూఢిల్లీ,ఆగస్ట్21 : దేశంలో ఇటీవల చక్కెర ధరలు పెరగడంపై కేంద్రం స్పందించింది. ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం వల్లే వీటి ధరలు పెరిగాయనడం సరికాదని పేర్కొంది. స్థానికంగా దిగుబడి తగ్గడం, పండగల వేళ డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణాలని స్పష్టం చేసింది. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టామని.. నిల్వలపై పరిమితులు విధించడంతోపాటు దిగుమతులపైనా సుంకాలు తగ్గించామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశంలో జులై 20న కిలో చక్కెర ధర రూ.48.18గా ఉండగా.. ఆగస్టు 20నాటికి అది రూ.55.70కు పెరిగింది. దీంతో ఇథనాల్ తయారీకి కోసం చక్కెర మళ్లించడం వల్లే ఈ ధరలు పెరిగాయని విపక్షాలు విమర్శలు గుప్పించాయి. పెట్రోల్‌లో కలిపే ఇథనాల్ తయారీ కోసం మళ్లించే చక్కెర వాటా 2022-23లో 12శాతం ఉండగా.. 2025-26లో 9శాతానికి తగ్గిందని కేంద్రం తెలిపింది. అంచనాల కంటే తక్కువ దిగుబడి రావడం, పండగల వేళ డిమాండ్, పంట నష్టం, అంతర్జాతీయ సరఫరాల్లో అంతరాయం, ఊహాగానాలతో కొంతమంది నిల్వలు పెంచడం, తదితర కారణాల వల్ల ధరలు పెరిగాయని స్పష్టం చేసింది. దేశంలో దాదాపు మూడోవంతు ఇథనాల్.. మొక్కజొన్న వంటి ధాన్యాల నుంచే ఉత్పత్తి అవుతోందని తెలిపింది. దేశవ్యాప్తంగా గత వారం రోజులుగా చక్కెర ధరలు పెరుగుతున్న క్రమంలో.. ఈ పరిణామంపై బీహార్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రావణ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈరోజుల్లో ప్రతీ ఒక్కరికీ డయాబెటిస్ ఉందని.. అందువల్ల పంచదార ధర పెరిగినా పెద్ద ప్రభావం ఏం ఉండకపోవచ్చని ఈ బీహార్ మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రీ-డయాబెటిక్, డయాబెటిక్ కేసులు పెరుగుతున్న కారణంగా ప్రజలు ఎలాగూ చక్కెర వినియోగం విషయంలో జాగ్రత్త పడుతున్నారని.. ఈ క్రమంలో చక్కెర ధర పెరిగినా దేశ ప్రజలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చనేది ఈ మంత్రి వ్యాఖ్యల సారాంశం. మధుమేహ రోగుల కేసులు పెరుగుతున్నందున, ప్రజలు స్వీట్లు తినడం లేదని, స్వీట్లు తక్కువగా తింటున్నారని మంత్రి చెప్పారు. విలేకరుల ముందు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇదెక్కడి లాజిక్ అని.. మంత్రి ప్రకటనపై ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన ఆర్జేడీ మాత్రం కుమార్‌పై తీవ్రమైన వ్యంగ్యంతో విరుచుకుపడింది. కప్పు టీతో తమ దినచర్యను ప్రారంభించే లేదా బ్రెడ్ లేదా బిస్కెట్‌ను టీలో ముంచుకుని తాగే సామాన్య ప్రజలు, పెరుగుతున్న చక్కెర ధరల వల్ల తీవ్ర ప్రభావానికి గురయ్యారని ఆర్జేడీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ తెలిపారు. శ్రావణ్ కుమార్ ఒక మంత్రి అయినందు వల్ల.. ఆయన పెరుగుతున్న చక్కెర ధరను భరించగలరని.. అందుకే చక్కెర ధరలపై సామాన్య ప్రజల ఆందోళనలు ఆయనకు హాస్యాస్పదంగానే అనిపించవచ్చని అహ్మద్ అన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేయాలి : మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్21 : ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభివర్ణించారు. మీరు ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేసి.. వారితో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు లక్షల కంటే తక్కువగా కూలీల నమోదు ఉందని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లుగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. ఆ సంఖ్యను కనీసం12 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు కూలీలతో పనులు చేయించినప్పుడు.. మనం ఎందుకు చేయించ లేకపోతున్నామని ఫీల్డ్ ప్రతినిధుల బృందాన్ని మంత్రి సీతక్క సూటిగా ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించి ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాల్సి ఉందని సూచించారు.

# రూపారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి

### హన్మకొండలో టీచర్ల ర్యాలీ

హన్మకొండ,ఆగస్ట్21 : నల్గొండ జిల్లాలోని నాగార్జున హై స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ హనుమకొండ జిల్లా అన్‌అయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏకశిలా పార్క్ నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో హడుప్సా సభ్య పాఠశాలలకు చెందిన కరెస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్?, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం హడుప్సా ప్రతినిధులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. రూపారెడ్డి హత్యకు బాధ్యులైన వారిపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులకు తగిన శిక్ష పడేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హడుప్సా అధ్యక్షుడు తక్కళ్లపల్లి బుచ్చిబాబు, జనరల్ సెక్రటరీ ఎం.సంతోష్‌రెడ్డి, ట్రెజరర్ డి.శంకర్, చీఫ్ అడ్వైజర్లు జనార్ధన్, వేణుమాధవ్, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ మధుకర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, రామారావు, వెంకట్రెడ్డి, ఏ.ఎం.రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మిని కొనసాగించాలి

### ముథోల్ నేతల డిమాండ్

ఆదిలాబాద్,ఆగస్ట్21 : పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న కల్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తహసీల్ కార్యాలయం వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకు ముందు అన్నబావు సాటే, చత్రపతి శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శ్రీ విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈపాటికి ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం చెల్లించకపోవడంతో రైతు బీమా పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియోద్దిన్, సుంకేటపోశెట్టి, ఎన్నిల అనిల్, గంధం పోశెట్టి, బాబు, దొంతుల దేవి దాస్, జి కాశీనాథ్, దేవన్న, చిన్న పార్డి దత్తు, ఏఖినోద్దీన్, గడపాలే దత్త్రాత్రి, జీవన్, వర్ని రమేష్, చోండి పోతన్న, మాదన్న, నాయకులు పాల్గొన్నారు.

# పీజీ వైద్య విద్యార్థి ప్రియాంక మృతి కేసు

### నిందితుల రిమాండ్ మరో 14 రోజులు పొడిగింపు

రాజమండ్రి,ఆగస్ట్21 : పీజీ వైద్య విద్యార్థి ప్రియాంక మృతి కేసులో నిందితులకు విధించిన రిమాండ్‌ను కోర్టు మరోసారి పొడిగించింది. నిందితులు సురవరపు దస్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్‌లకు 14 రోజుల పాటు కోర్టు శుక్రవారం రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 3వ తేదీ వరకు వారికి ఈ రిమాండ్ విధించింది. రెండు రోజుల కస్టడీ పూర్తికావడంతో నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలు సిబ్బందికి పోలీసులు అప్పగించారు. ఆగస్టు 3వ తేదీ రాజమండ్రి ప్రసాద్ ఆదిత్య మాల్ వద్ద మద్యం మత్తులో సురవరపు దస్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ కారును వేగంగా నడిపారు. ఆ సమయంలో స్కూటీపై వెళ్తున్న వైద్య విద్యార్థులను ఆ కారుతో బలంగా ఢీకొట్టారు. దీంతో స్కూటీపై నుంచి వైద్య విద్యార్థి ప్రియాంక కింద పడిపోయింది. ఆమెను పలుమార్లు కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. నంతరం కారులో వారు పరారయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని.. ప్రియాంకను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో.. మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. ఆగస్టు 9వ తేదీన ప్రియాంక మరణించింది. ప్రియాంక మృతి కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించింది. అందులో భాగంగా ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఐపీఎస్ అధికారి పాటిల్ మనీష్ దేవరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ కేసులో గురువారం నిందితులతో పోలీసులు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసిన సంగతి తెలిసిందే.

# షావుకారు జనకి మృతికి ప్రముఖుల సంతాపం

### చిరంజీవి, ఎన్టీఆర్, విజయ్‌ల సంతాప ప్రకటన

చెన్నై,ఆగస్ట్21 : ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా షావుకారు జానకికి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. షావుకారు జానకి మరణంపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ' ప్రముఖ నటి, పద్మశ్రీ షావుకారు జానకి ఇకలేరనే వార్త ఎంతో బాధ కలిగించింది. 'షావుకారు' చిత్రంతో మొదలైన ఆమె సుదీర్ఘ సినీ ప్రస్థానం తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో దాదాపు ఏడు దశాబ్దాలపాటు కొనసాగింది. వైవిధ్యమైన పాత్రలకు తన సహజమైన నటనతో ప్రాణం పోసి, ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నటి ఆమె. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. షావుకారు జానకి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ స్పందిస్తూ.. 'తెలుగు, భారతీయ సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన షావుకారు జానకి మరణవార్త ఎంతో బాధ కలిగించింది. జానకి సినీ ప్రయాణం, ఆమె పోషించిన పాత్రలు ఎప్పటికీ మన జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందిస్తూ.. 'తన అద్వితీయమైన నటనతో ఎన్నో తరాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి అనారోగ్యంతో కన్నుమూశారనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, వేదనకు గురిచేసింది. చిత్ర పరిశ్రమలో 70 ఏళ్లకు పైగా ప్రయాణించి, లెక్కలేనన్ని పాత్రలకు జీవం పోసిన ఆమె కళా సేవ ఎల్లప్పుడూ కొనియాడదగినది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో నటించి రికార్డు సృష్టించడంతో పాటు.. పద్మశ్రీ, కలైమామణి, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలను అందుకున్న షావుకారు జానకి మరణం సినీ రంగానికి తీరని లోటు' అని అన్నారు. మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు స్పందిస్తూ.. 'లెజెండరీ నటి షావుకారు జానకి మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆమె హుందాతనం, గౌరవం, అద్భుతమైన నటనా ప్రస్థానం తరతరాలకూ నిలిచి ఉంటాయి. నేటి యువత ఆమె ఎంతటి గొప్ప మహోన్నతమైన వ్యక్తో తప్పకుండా తెలుసుకోవాలి. ఆమె కుటుంబసభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అని రాసుకొచ్చారు.

# కాళేశ్వరం నీటితో చెరువులు నింపాలి

### బిఆర్ఎస్ నేతల డిమాండ్

యాదాద్రి,ఆగస్ట్21 : వర్షాభావంతో ఎండిపోతున్న పంటలను ఆదుకునేందుకు ఆలేరు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను కాళేశ్వరం జలాలతో నింపి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాజాపేట మండలం బొందుగులలో ఎండిపోయిన పంట పొలాలు, చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కల్లూరి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పంటలు ఎండిపోతున్నాయన్న సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించగా, నాట్లు వేసిన 25 రోజులకే పంటలు ఎండిపోతున్న దుస్థితి కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు 50 నుంచి 60 ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, మరో 100 ఎకరాల వరకు పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని చూసి గుండె తరుక్కుపోయిందన్నారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా పాడిపంటలతో కళకళలాడిందని అన్నారు. గత ఏడాది ఆలేరు నియోజకవర్గంలో 1,000 చెరువులు నింపామని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించారని, ప్రస్తుతం వర్షాలు లేక చెరువులు, బోర్లు, బావులు ఎండిపోతున్నా చెరువులు నింపాలనే సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. తక్షణమే కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో ఆలేరు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే తపాస్‌పల్లి జలాలతో బొందుగుల చెరువును నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ, విదేశీ పర్యటనలు చేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, జల సాధన సమితి అధ్యక్షుడు ఎర్ర గోకుల జశ్వంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు, ఉపసర్పంచ్ యండి అబీద్, నాయకులు గుండెగోని శీను, రాంగోపాల్‌రెడ్డి, వరిమడ్ల బాలకృష్ణ, స్వామి, నిమ్మల సుదర్శన్, బోయిని రాజు, మాపు భాస్కర్ పాల్గొన్నారు.

# ఫలించిన రాహుల్ పోరాటం

### పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు

న్యూఢిల్లీ,ఆగస్ట్21 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ విపక్షనేత రాహుల్ గాంధీ పోరాటం ఫలించింది. రాహల్ పోరాటానికి కేంద్రం మెడలు వంచింది. రాహుల్ ధర్నాకి తలొగ్గిన ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ దగ్గర సీజేపీ చలో పార్లమెంట్ నిరసనల్లో పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జులై 20న విద్యార్థులు చలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారు. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ప్రయోగించారు. సాహిల్ లోచబ్ అనే నిరసనకారుడు పె÷-లలెట్ గన్ కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో సాహిల్ లోచబ్ శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆశ్రయించాడు. రాహుల్ గాంధీ స్వయంగా సాహిల్, అతని కుటుంబ సభ్యులను తీసుకుని స్టేషన్?కు వెళ్లి బాధితుడి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరాడు. కానీ పోలీసులు కేసు రిజిస్టర్ చేసేందుకు ఒప్పుకోలేదు. దీంతో రాహుల్ గాంధీ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగాడు. బాధితుడి శరీరంలో 200కు పైగా పె÷-లలెట్ షెల్స్ ఉన్నాయని.. ఒక కంటి చూపు కోల్పోయినప్పటికీ కేసు నమోదు చేయరా అని పోలీసులు, కేంద్ర ప్రభుత్వం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ధర్నాకు సంఘీభావంగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్టేషన్ దగ్గరకు చేరుకున్నారు. బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని రాహుల్ తెగేసి చెప్పాడు. కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసనలు, రాహుల్ గాంధీ పట్టుబట్టడంతో ఎట్టకేలకు దిగొచ్చిన ఢిల్లీ పోలీసులు బాధితుడు సాహిల్ లోచబ్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు.


# సంపాదకీయం

## ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేశాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

# బడుల బాగుకు కదులుతున్న 'బొద్దింకలు'






దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో వేలాది పాఠశాలలు కనీస మౌలిక సౌకర్యాలు లేక, తగిన ఉపాధ్యాయులు లేక అనేక లోపాలతో దిక్కులు చూస్తున్నాయి. పాలకులు ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామీణ స్కూళ్లలో కొన్ని రోజులు వీరి పిల్లలు చదివితే బడి పిల్లల బాధలేమిటో పాలకులకు తెలుస్తుంది. అందుకే గ్రామాల్లోని బడులు బాగుపడాలంటే పాలకులు దిగివచ్చేలా ప్రజలే ఉద్యమం సాగించాలి అని కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) పిలుపు నిచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు ఎంత అధ్వాన స్థితిలో ఉన్నాయో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి కదలిక తీసుకు రాడానికి 'స్కూల్ థిక్ కరో' అనే ప్రచార ఉద్యమాన్ని కాక్రోచ్ జనతా పార్టీ సంస్థాపకులు బుధవారం (19.8.26) ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకవైపు ప్రైమ్ మినిస్టర్ సిటిజన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఇన్ ఎమర్జెన్సీ సిట్యుయేషన్ (పిఎం కేర్స్) నిధి కింద రూ. 8452 కోట్లు మూల్గుతుండగా, మరో వైపు బడిపిల్లలు తమ బడుల్లో ఎలాంటి సౌకర్యాలు లేక గగ్గోలు పెడుతున్నారని, ఈ పరిస్థితుల్లో పిఎం కేర్ నిధులను పాఠశాలల అభివృద్ధికి ఎందుకు ఖర్చు చేయకూడదు? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. సకల సౌకర్యాలతో ఒక పాఠశాల భవనాన్ని నిర్మించాలంటే కనీసం రూ. 8 కోట్లు ఖర్చవుతుందని, పిఎం కేర్స్ రూ. 8452 కోట్లతో వెయ్యి స్కూళ్లు కన్నా ఎక్కువ స్కూళ్లు నిర్మించవచ్చని ఆయన చేసిన సూచన సమంజసంగానే ఉంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేయడానికి పిఎం కేర్స్ నిధి ఏర్పాటైంది. ఈ నిధుల నిర్వహణ, వినియోగంలో ఎలాంటి పారదర్శకత కనిపించక ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. భారీ మొత్తంలో ఈ నిధులు ఖర్చుకాకుండా నిల్వ ఉంటున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఈ నిధులను పాఠశాలల వంటి అత్యవసర అభివృద్ధి పనులకు వినియోగిస్తే బాగుంటుంది. ఈ మేరకు పనులు జరగాలంటే కాక్రోచ్ జనతా పార్టీ వంటి రాజకీయ అతీత వ్యవస్థలు కదం తొక్కితేనే ప్రభుత్వం దిగివస్తుంది. యుడిఐఎస్ఇ 202425 నివేదిక ప్రకారం దేశంలో అన్ని ప్రాంతాలు కలిపి మొత్తం 14.71,473 పాఠశాలలుండగా, పార్లమెంట్ సమాచారం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 12,34,788 పాఠశాలలున్నాయి. వీటిలో 1,04,000 కు పైగా పాఠశాలలు కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. వీటిలో 89% గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండడం గమనార్హం. ఒక్క ఉపాధ్యాయుడే ఒకేసారి అనేక తరగతులకు బోధించాల్సి రావడంతో విద్యానాణ్యత దెబ్బతింటోంది. బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో గ్రామీణ పాఠశాలలు కిక్కిరిసి ఉంటున్నాయి. జార్ఖండ్‌లో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి 47:1 వరకు నమోదవుతోంది. అనేక గ్రామీణ ప్రాంతాలు కాంట్రాక్ట్ లేదా తగిన వృత్తిపరమైన శిక్షణ లేని ఉపాధ్యాయులపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. 1.19 లక్షల పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేదు. దీనివల్ల డిజిటల్ లెర్నింగ్ ఆగిపోవడమే కాక, సరైన విద్యా వాతావరణం లేకుండా పోతోంది. ఇటీవల నీతి ఆయోగ్ నిర్వహించిన సమీక్ష ప్రకారం సుమారు 8592 పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్లు లేవు. 61,000కు పైగా పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉపయోగించలేని దుస్థితిలో ఉన్నాయి. సురక్షితమైన, గోప్యత కలిగిన మాసిక ధర్మ పరిశుభ్రత సదుపాయాలు లేకపోవడంతో బాలికలు 8వ తరగతి తోనే చదువులను ఆపేస్తున్నారు. 59,829 పాఠశాలల్లో చేతులు శుభ్రం చేసుకునే సదుపాయం లేక వ్యాధులు వ్యాపిస్తున్నాయి. సుమారు 1.19 లక్షల పాఠశాలలు విద్యుత్ కనెక్షన్ లేకుండా కొనసాగుతున్నాయి. గ్రామీణ పాఠశాలల్లో కేవలం 44.9 శాతం పాఠశాలలకు మాత్రమే ఇంటర్నెట్ సదుపాయం ఉంది. అలాగే కంప్యూటర్ ల్యాబ్‌లు తరచుగా తాళం వేసి ఉంటున్నాయి. విద్యుత్ సమస్యలతోపాటు ఇంటర్నెట్ లేకపోవడం, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన సిబ్బంది కొరత ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. 51 శాతానికి పైగా పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు లేవు. ఫలితంగా విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవం తగ్గి, కేవలం సిద్ధాంతపరమైన, కంఠస్థ విద్యపైనే ఆధారపడవలసి వస్తోంది. 60 శాతానికి పైగా పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్లు వంటివి లేకపోవడంతో దివ్యాంగ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బెంచీలు, డెస్కులు లేక విద్యార్థులు తడినేలపై కూర్చోవలసి వస్తోంది. అనేక ప్రాథమిక పాఠశాలల్లో భవనాల పైకప్పులు కారిపోవడం, గోడలకు పగుళ్లు రావడం, నిర్మాణం పనుల్లో జాప్యం, అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే ఆ భవనాలు విడిచిపెట్టాల్సిందే. వనరులు, నిధులు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల కొరత అనేక ప్రాంతాల్లో కొనసాగుతోంది. జీతాలు ఆలస్యంగా చెల్లించడం వంటి సమస్యలతో ఉపాధ్యాయులు నిరుత్సాహపడి తరచుగా తరగతులకు గైరుహాజరు కావడం కనిపిస్తోంది. అధికారుల పర్యవేక్షణ నిరంతరం విద్యార్థుల నమోదుపైనే ఉంటోంది తప్ప కనీస మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టడం లేదు. విద్యార్థుల నమోదు పెరగడం ఒక్కటే విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రమాణం కాదు. విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, పరిశుభ్రమైన నీరు, ప్రయోగశాలలు, లైబ్రరీలు, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు ప్రతి పాఠశాలలో ఉంటేనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుంది. కేంద్ర ప్రభుత్వం విద్యకు తన జిడిపిలో సుమారు 4.3 శాతం మాత్రమే కేటాయిస్తోంది. జిడిపిలో 6 శాతం విద్యకు కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) లక్షంతో పోలిస్తే ఈ కేటాయింపు చాలా తక్కువనే చెప్పవచ్చు.

## సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు

### సంబంధం లేకుంటే ఖండించాలా కదా

### మంత్రి సురేఖపై ఎమ్మెల్యే ఆగ్రహం

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష.. పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెప్పించాలా? మీ ఎంట్లంల్గ÷న్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.

## వరలక్ష్మీదేవిగా అభయమిచ్చిన కనకదుర్గమ్మ

### ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు... పలు ఆలయాల్లో శ్రావణ సందడి

విజయవాడ,ఆగస్ట్20 : శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరలక్ష్మి దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. అమ్మవారికి దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అంతరాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు రద్దు చేశారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దుర్గమ్మ ఆలయంతోపాటు రాష్ట్రంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే కొన్ని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. శాకంబరీ దేవి అలంకరణలో కుంకుళ్లమ్మ అమ్మవారు.. భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు. భక్తులు.. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. భీమవరం మావుళ్లమ్మకు నాలుగు లక్షల గాజులతో అలంకరించారు.శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారిని ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఇందుకోసం భక్తులు నాలుగు లక్షల గాజులను సమర్పించారు. నెల్లూరు జిల్లాలో శ్రావణ శుక్రవార పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, విశేషార్చనలు, సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని గాజులు, వజ్రకిరీటంతో ప్రత్యేకంగా అలంకరించారు. అటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విశాఖపట్నం: శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపారు. శ్రీకనకమహాలక్ష్మి, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## పవన్, లోకేశ్‌ల వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు

అమరావతి, ఆగస్టు 21 : వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మి స్వరూపంగా పూజిస్తామని అన్నారు. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మి అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని పవన్ ఆకాంక్షించారు. 'శ్రావణ మాసంలో నిర్వహించే పవిత్రమైన వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలకు, కుటుంబ సౌభాగ్యానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మి స్వరూపంగా పూజిస్తూ, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించే ఈ పవిత్ర పర్వదినం మన ఆధ్యాత్మిక వారసత్వంలోని గొప్ప విశిష్ఠతను ప్రతిబింబిస్తుంది.

## నంద పట్టికి గోవింద పట్టం

గోవర్ధన లీలలో బాలకృష్ణుడు దరిద్ర నారాయణ- దీనజన సేవ, ఆర్తులను ఆదుకోవడమే పరమ ధర్మంగా ప్రకటించాడు. 'గో' అనగా ఆవు. గోవర్ధన మనగా గో సంరక్షణ, సంవర్ధనం. 'గో' అంటే భూమి. కృష్ణుడు అసురులను సంహరించి, అవనీభారం తొలగించి, ధరణిని ఉద్ధరించాడు. 'గో' శబ్దానికి వేదమని కూడా అర్థం. పరమాత్మ కనుమరుగవుతున్న వేద- సనాతన ధర్మాన్ని మనునట్లుగ ఉజ్జీవింప జేశాడు.'గో' అని ఇంద్రియానికి కూడా పేరు. అధోముఖంగా- యథా ప్రకారంగా ప్రపంచ పరంగా- విషయాల పట్ల ప్రవహించే ఇంద్రియ ధారను తన- పరమాత్మ వైపు మళ్లునట్లు చేశాడు గోవిందుడు. ఇదే గోవర్ధన లీలా పరమార్థం! ఇంద్రదేవత పూజకన్న భాగవతేంద్రుని- భక్తవరుని పూజయే మిన్న అని ఈ గోవర్ధన లీలలో కన్నయ్య నిర్ణయం! శ్రీగిరిరాజైన గోవర్ధనుడు హరిదాసవర్యుడు- భక్తులలో శ్రేష్ఠుడు. భగవంతునికి చాల ఇష్టుడు. భగవల్లీలలో జడ- చేతన భేదం- తేడా పొడసూపదు. భగవత్పూజ లేక భాగవత పూజ- భక్తి సిద్ధాంత రీత్యా నిండైన ఈ రెండు విధాల పూజకే చెల్లుబాటు. సురపతి ఇంద్రుని మతిలో అసుర భావం- అహంకారం ముసురుకొంది. తన ఇష్టానికి- ఇష్టి (యాగాని)కి నష్టం వాటిల్లిందని రుష్టుడై, కోపావిష్టుడై దుష్టభావంతో అతడు అమాయక ప్రజలకు, పశువులకు నష్టం కలిగించాలని ఉపలవృష్టి- రాళ్లవాన కురిపించాడు. 'నక్రోధో న చ మాత్సర్యం..' కాని, భగవంతుని యందు, భక్తుని యందు రోషావేశాలు ఎప్పుడూ ఉండవు. ఇంద్రుడు గోజాతిని నశింప జేయ పూనగా ఉపేంద్రుడు కృష్ణచంద్రుడు 'గోవర్ధనుడు' దానిని రక్షించి వృద్ధి పరచాడు. అదృష్ట- పరోక్షమైన ఇంద్రుని కాక, దృష్ట- ప్రత్యక్షమైన దైవాన్ని పూజింప చేసి, పుణ్యాన్ని అందరికీ పంచిపెట్టాడు. శుకముని అవనీపతితో- పరీక్షిత్ భూజానీ! గోవర్ధన గిరిని గొడుగుగా పైకెత్తి పట్టిన గోపాల శిరోమణి, గోప గోపీ రమణలను కని భయపడవద్దని ఊరడిస్తూ ఇలాగని పలికాడు.. గోప వనితలారా! కలత పడకండి. గోపకులారా! కొండలమందక- కలవరపడక మీమీ పసుల మందలతో వచ్చి మీకు నచ్చిన చోట ఈ కొండ క్రింద నిలవండి.



ఆధ్యాత్మికం

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

## ద్యావ శ్రీనివాస్ రెడ్డి



**మానకొండూర్, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.పార్టీ మండలాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఎం.ఎన్.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, రీజినల్ కాన్సర్ సెంటర్ ఆద్వర్యంలో ఈనెల 23న మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇన్స్టిట్యూట్ కు చెందిన 30 మంది వైద్యులు అందుబాటులో ఉండి మహిళలకు చాతి, నోటి, గర్భాశయ క్యాన్సర్లకు స్క్రీనింగ్ నిర్వహిస్తారని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు,వైద్య సలహాలు,కళ్ళ అద్దాలు సూచించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ పరీక్షలకు ఆదార్ కార్డు,కంటి పరీక్షలకు రేషన్ కార్డును కూడా వెంట తెచ్చుకోవాలని సూచిస్తూ మండలంలోని అన్ని గ్రామాల్లో సంభందిత సమస్యలున్న మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంకిత్ ఆసుపత్రి ఎండి.కవ్వంపల్లి అనురాధ, ఎమ్మెల్యే సత్యనారాయణ మార్గదర్శకంలో నిర్వహించే కార్యక్రమంలో అన్ని గ్రామాల మహిళలు పరీక్షలు చేసుకునేలా ఆయా గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు పూర్తి సమాచారాన్ని అందించి మహిళల ఆరోగ్య రక్షణలో భాగస్వాములు కావాలని శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఊటూరు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, దేవంపల్లి సొసైటీ వైస్ చైర్మన్ వరహాల చారి, నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తాళ్ళపల్లి సంపత్ గౌడ్, బందెల మహేందర్, ఇర్ఫాన్, రామాంజనేయులు, రేవెల్లి రాజలింగం, కనకం కుమార్, కుంభం చిరంజీవి, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం.... పార్టీలో అందరికీ సమన్యాయం ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబశివరావు



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవస్థ కొందరి మీద ప్రేమ కొందరు మీద విపక్షత ఈ మధ్యకాలంలో రేవంత్ రెడ్డి ని గాని పిసిసి అధ్యక్షునిగాని ఇంకా ఇతర నాయకులు మీద నల్లగొండ చెందిన రాజగోపాల్ రెడ్డి కానీ కోమటిరెడ్డి కానీ వారు ఏదైనా సీఎంను మాట్లాడిన ఇతర నాయకుల మాట్లాడిన మీరేమన్న నోటీసులు ఇచ్చారా ఈరోజు కొండ సురేఖ కూతురు మాట్లాడిన తెల్లారే నోటీసులు ఇవ్వడం కరెక్ట్ ఆ బీసీలు అంటే ఎంత చులకనగా ఉన్నట్లు ఉన్నది కాంగ్రెస్ పార్టీలో చిన్న పెద్ద అందరికీ ఒకే న్యాయం ఉండాలని రాహుల్ గాంధీ చెబుతుండగా మీరు దానికి విరుద్ధంగా ఈరోజు బీసీ బిడ్డకు ఆమె మాట్లాడిన దాంట్లో వాస్తవాలు ఉంటే అట్టిన పక్కన పెట్టి ఒక నోటీసులు ఇచ్చి బీసీలు అనే వాళ్ళని పార్టీలో లేకుండా చేసే విధానం గా ఉన్నది ఈ రాష్ట్రంలో బీసీలు ఎక్కువ వాటర్ లో ఉన్నారనేది కూడా గుర్తుపెట్టుకోవాలి కొండ సురేఖ కూతురు మాట్లాడితే కొండా సురేఖ కి నోటీసులు ఇస్తారు, నల్గొండ మంత్రులకు ఒక న్యాయం వరంగల్ లో వాళ్లకి ఒక న్యాయం పెద్దలందరూ కూడా ఈ సంస్కృతిని ఎవరికైనా ఒకే పద్ధతిలో ఉండే విధంగా చూడాలని ఒక బీసీ నాయకుడిగా నేను తెలియపరుస్తున్న అయ్యా పెద్దలారా రాజగోపాల్ రెడ్డి రోజు నిన్నగాక మొన్న మా శీనన్న విమర్శలు చేస్తే మీరేమన్న నోటీసులు ఇచ్చారా అంతకుముందు సీఎం అని బహిరంగంగానే అన్నదమ్ములు ఇద్దరు విమర్శిస్తే మీరు ఏమన్నా నోటీసులు ఇచ్చి వివరణ అడిగారా బీసీల కైనా ఓసీల కైనా రాజీవ్ గాంధీ గారి పెట్టింది ఒకే సిద్ధాంతం తెలంగాణ రాష్ట్రంలో మీరు ప్రత్యేక చట్టం చేసినట్టు ఉన్నది టార్గెట్ చేసి మీరు నోటీసులు ఇవ్వటం సరైన పద్ధతి కాదని నా అభిప్రాయం పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన అందరిని సమానంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ గౌరవంగా ఉంటది అని కూడా తెలియపరుస్తా ఉన్నా బీసీలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మేము గౌరవించాల్సిన టువంటి బాధ్యత సీఎం పైన పిసిసి పైన క్రమశిక్షణ సంఘం పైన ఉన్న దాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది అందరికి ఒకే న్యాయం చేయండి కాంగ్రెస్ పార్టీని బతికించండి మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు సాంబశివరావు ఓ పత్రిక ప్రకటనగా మాట్లాడుతూ కొందరి మీద ప్రేమ కొందరు మీద విపక్షత ఈ మధ్యకాలంలో రేవంత్ రెడ్డి గారిని గాని పిసిసి అధ్యక్షునిగాని ఇంకా ఇతర నాయకులు మీద నల్లగొండ చెందిన రాజగోపాల్ రెడ్డి కానీ కోమటిరెడ్డి కానీ వారు ఏదైనా సీఎంను మాట్లాడిన ఇతర నాయకుల మాట్లాడిన మీరేమన్న నోటీసులు ఇచ్చారా ఈరోజు కొండ సురేఖ కూతురు మాట్లాడిన తెల్లారే నోటీసులు ఇవ్వడం కరెక్ట్ ఆ బీసీలు అంటే ఎంత చులకనగా ఉన్నట్లు ఉన్నది కాంగ్రెస్ పార్టీలో చిన్న పెద్ద అందరికీ ఒకే న్యాయం ఉండాలని రాహుల్ గాంధీ గారు చెబుతుండగా మీరు దానికి విరుద్ధంగా ఈరోజు బీసీ బిడ్డకు ఆమె మాట్లాడిన దాంట్లో వాస్తవాలు ఉంటే అట్టిన పక్కన పెట్టి ఒక నోటీసులు ఇచ్చి బీసీలు అనే వాళ్ళని పార్టీలో లేకుండా చేసే విధానం గా ఉన్నది ఈ రాష్ట్రంలో బీసీలు ఎక్కువ వాటర్ లో ఉన్నారనేది కూడా గుర్తుపెట్టుకోవాలి కొండ సురేఖ కూతురు మాట్లాడితే కొండా సురేఖ కి నోటీసులు ఇస్తారు నల్గొండ మంత్రులకు ఒక న్యాయం వరంగల్ లో వాళ్లకి ఒక న్యాయం పెద్దలందరూ కూడా ఈ సంస్కృతిని ఎవరికైనా ఒకే పద్ధతిలో ఉండే విధంగా చూడాలని ఒక బీసీ నాయకుడిగా నేను తెలియపరుస్తున్న అయ్యా పెద్దలారా రాజగోపాల్ రెడ్డి రోజు నిన్నగాక మొన్న మా శీనన్న విమర్శలు చేస్తే మీరేమన్న నోటీసులు ఇచ్చారా అంతకుముందు సీఎం అని బహిరంగంగానే అన్నదమ్ములు ఇద్దరు విమర్శిస్తే మీరు ఏమన్నా నోటీసులు ఇచ్చి వివరణ అడిగారా బీసీల కైనా ఓసీల కైనా రాజీవ్ గాంధీ పెట్టింది ఒకే సిద్ధాంతం తెలంగాణ రాష్ట్రంలో మీరు ప్రత్యేక చట్టం చేసినట్టు ఉన్నది టార్గెట్ చేసి మీరు నోటీసులు ఇవ్వటం సరైన పద్ధతి కాదని నా అభిప్రాయం పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన అందరిని సమానంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ గౌరవంగా ఉంటది అని కూడా తెలియపరుస్తా ఉన్నా బీసీలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మేము గౌరవించాల్సినటువంటి బాధ్యత సీఎం పైన పిసిసి పైన క్రమశిక్షణ సంఘం పైన ఉన్న దాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది అందరికి ఒకే న్యాయం చేయండి కాంగ్రెస్ పార్టీని బతికించండి, తెలిపారు.

# ఇస్నాపూర్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత
- రుద్రారం, పాశంమైలారం, చిట్కుల్ వార్డుల్లో రూ.2 కోట్ల 70 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు:** ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం, పాశం మైలారం, చిట్కుల్ వార్డుల్లో సుమారు రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడంతో పాటు, కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తూ.. ఇస్నాపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, గాయత్రి పాండు, కౌన్సిలర్లు పాండు, సంధ్య నవీన్ రెడ్డి, లత వెంకటేష్, రాజు, ఆంజనేయులు, వెంకటేష్, అరుణ్, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, బాబా, అసీయ బేగం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, కృష్ణ, రాజు, బండ రాజు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజ

- "వాయనం పంచుకోవడం ద్వారా మహిళల మధ్య ప్రేమ, ఆత్మీయత, సోదరభావం మరింత బలపడుతుంది"
- క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్





**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్) :-** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో, క్లబ్ అధ్యక్షురాలు లయన్ డా. శరణ్య యాదవ్ నేతృత్వంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మీ అమ్మవారి వ్రత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం స్త్రీల భక్తి, కుటుంబ శ్రేయస్సు, సిరిసంపదలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన ఆధ్యాత్మిక వేడుక అని అన్నారు. వాయనం పంచుకోవడం ద్వారా మహిళల మధ్య ప్రేమ, ఆత్మీయత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.అలాగే శ్రీ వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ప్రధాన రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయండి

## కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ లో గత 8 నెలల క్రితం వేసిన ప్రధాన రోడ్డుకు లైటింగ్ సౌకర్యం లేక రాత్రి వేళల్లో పూర్తిగా చీకటి మయంగా ఉంటోందని, దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ రాకపోకలు సాగిస్తున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, జనగామలో పురాతన కాలం నాటి కాకతీయ రాజులు నిర్మించిన, దేశంలోనే ఎక్కడా లేని విధంగా అతి పెద్ద శివలింగాలతో కూడిన త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉందని, ఇక్కడ నిరంతరం పూజలు జరగడం వల్ల నిత్యం వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఈ ఆలయ దర్శనానికి వస్తుంటారని తెలిపారు. లైట్లు లేక చీకట్లో ప్రజలు, వాహన దారులు ప్రమాదాల తో పాటు భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు, అదేవిధంగా భవిష్యత్తులో ఈ ఆలయ ప్రాముఖ్యత దృష్ట్యా మరింత మంది భక్తులు, పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, కనుక ఇట్టి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా సాధారణ లైట్లు కాకుండా, అందమైన సెంట్రల్ లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే జనగామకు మరింత పర్యాటక శోభ చేకూరుతుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు.

# గన్ శ్యామ్ దాస్ నగర్‌లో సైడ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

## కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ సూర రమ





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పాలకుర్తి మండలంలోని గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ప్రారంభించారు. గ్రామంలో అభివృద్ధి పనుల కోసం డి ఎం ఎఫ్ టి నిధులు కేటాయించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామానికి 15 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులు మంజూరు చేశారు. ఈ నిధుల్లో భాగంగా 5 లక్షల వ్యయంతో ఓర్సు ఎల్లస్వామి ఇంటి నుంచి నర్ర కుమార్ ఇంటి వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. డ్రైనేజీ నిర్మాణంతో గ్రామ ప్రజలకు మురుగు నీటి సమస్య నుంచి ఉపశమనం కలగడంతో పాటు పారిశుధ్యం మెరుగుపడుతుందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల ఉదయ్, వార్డు సభ్యులు కోమిరే జ్యోతి రాజు, కంకటి శ్రీనివాస్ గౌడ్, సూర స్వరూప, సూర చిన్న మల్లయ్య, తపట్ల మోహన్, చొక్కాల వైష్ణవి--ఉదయ్, ఓల్లెపు అంజు కుమార్ సట్ల అశోక్, కొండ్రా సాయి, జంపాల శారదా, మాజీ వార్డు సభ్యులు ఓర్సు ఎల్లస్వామి, సంపంగి కుమార్, కోమిరే సురేష్, బాధవత్ శంకర్ నాయక్, కోమిరే శంకర్, ధరంగుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలి

## తహసిల్దార్‌కు బీజేపీ వినతి



**జమ్మికుంట ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాట్లాడుతూ... జమ్మికుంట మండలంలోని ప్రజలు గృహ నిర్మాణ పనులకు, అలాగే ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని జమ్మికుంట మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను కోరినట్లు చెప్పారు. జమ్మికుంట మండలానికి ఇసుక రీచ్ ఏర్పాటు చేయకపోతే ప్రజలతో కలిసి, బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తహసిల్దార్ కు వినతిపత్రం ద్వారా తెలియజేసినట్లు మండల అధ్యక్షుడు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచులు కేవిడే కుమార్ స్వామి, గరికడి శ్రీధర్, నాయకులు పుల్లూరి ఈశ్వర్, నాగపురి విక్రమ్, కొట్టాల మల్లేష్, భీమిలి వెంకటేశ్వర్లు, శెట్టి హరీష్, కనబోయిన సమ్మయ్య, భీమిలి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ఆవుల రాజేష్ యాదవ్ నియామకం



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ఆవుల రాజేష్ యాదవ్ ను నియమిస్తూ ఆ సంస్థ అడ్వైజర్, కన్వీనర్ డా. పి. మురళీ మనోహర్ ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా కన్వీనర్‌గా నియమితులైన ఆవుల రాజేష్ యాదవ్ ను ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అనేది భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన ఛారిటబుల్ ట్రస్ట్ అని, "వికసిత్ భారత్ కోసం యువతకు సాధికారత" అనేలక్ష్యంతో పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో భాగస్వాములై, యువతను సాధికారత వైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సంస్థాబలోపేతంతో పాటువిద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాసం, యువత సాధికారత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో తన వంతుగా కృషి చేస్తానని, ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రాజేష్ యాదవ్ ఆవుల తెలిపారు. నా నియమాకానికి నా మీద నమ్మకంతో బాధ్యతలుఅప్పగించిన సంస్థ పౌడర్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వనాథ్, ప్రొఫెసర్ డాక్టర్ గణేష్ తెలంగాణ స్టేట్ చైర్మన్ , సంస్థ అడ్వైజర్, కన్వీనర్ డా. పి. మురళీ మనోహర్ లకు రాజేష్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డికి మధిర స్విమ్మర్స్ ఘన నివాళి



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారెడ్డి మృతికి శుక్రవారం నాడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు బూస కోటేశ్వరరావు,యరమల కోటారెడ్డి, లెక్చరర్ ఆల ప్రసాద్ మాట్లాడుతూ రూపారెడ్డి విద్యారంగానికి అందించిన సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె మృతి విద్యారంగానికి, సమాజానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాద రావు,జంగా శ్రీనివాస్‌రెడ్డి,తూములూరి రాజా, మాటూరుపేట మాజీ ఎంపీటీసీ సర్పంచ్ రావూరి రాము, శీలం శ్రీనివాసరెడ్డి (ఎన్ఎస్ఆర్),చల్లా సత్యనారాయణ, గొల్లపల్లి శ్రీనివాసచారి, కస్తాల సతీష్, పిల్లి నరసింహారావు, ఏలూరు దుర్గాప్రసాద్, కంచిపోగు ఆదం, మేకల ఉపేంద్ర, మాచర్ల శ్రీనివాసరావు, షేక్ జానీ, ఎర్రి వీరయ్య, వేమిరెడ్డి పిచ్చిరెడ్డి, ఫైర్ కలర్స్ పాషా, గద్దల కోటయ్య, శాఖమూడి బ్రహ్మయ్య, గుర్రాల జనార్ధన్‌రెడ్డి, బండారు నరసింహారావు, జనగాం వెంకన్న, అర్జున్, బోడపాటి వెంకటేశ్వరరావు, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొనరు.

# కల్వచర్లలో ఈ నెల 24న ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

## ● ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోండి ● శ్రీ సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ● శ్రీ సత్యసాయి భజన మండలి, కల్వచర్ల కన్వీనర్ నూక రమేష్

**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు-- తెలంగాణ ఆధ్వర్యంలో, హైదరాబాద్ యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ బస్టాండ్ సమీపంలోని సాయి నిలయం, శ్రీ సత్యసాయి భజన మండలిలో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. 45 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో పురుషులు, మహిళలకు ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్, వైద్యుల కన్సల్టేషన్, క్యాన్సర్‌పై అవగాహన, కౌన్సెలింగ్ సేవలు అందించడంతో పాటు మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ (రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ), సర్వైకల్ స్క్రీనింగ్ (గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ) పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందని, అందువల్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్ నూక రమేష్ కోరారు. మొదట వచ్చే 150 మందికి మాత్రమే పరీక్షలు నిర్వహించ బడతాయి. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 23వ తేదీ ఆదివారం లోపు సాయి నిలయం, శ్రీ సత్యసాయి భజన మందిరం, కల్వచర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9491144849 । 9381377025 । 9014350145. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని




నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కల్వచర్లలోని సాయి నిలయంలో శ్రీ సత్యసాయి భజన మండలి కల్వచర్ల కన్వీనర్, విశ్రాంత సింగరేణి అధికారి నూక రమేష్, శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, సేవాదల్ కో-ఆర్డినేటర్ హన్మంతరావు, సత్యసాయి భజన మండలి సభ్యులు కొలిపాక సారయ్య, గరిగంటి రాజం, తోట ప్రసాద్, కొండ సమ్మయ్య, గుండ శంకరయ్య, పుల్లూరి అన్వేష్ తదితరులు తెలిపారు.

---

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

## రామగిరి మండల ఎంపీడీవో శైలజారాణీ





**రామగిరి, ఆగస్టు 20(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూర్ గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని ఎంపీడీవో శైలజారాణీ,పన్నూరు సర్పంచ్ చిందం మహేష్‌లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, హాస్టల్ లో తరగతి గదులు, వసతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ పరిశీలించడం జరిగింది. పాఠశాల ప్రత్యేకాధికారి మంజులకి పలు సూచనలు చేశారు. విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థలకు మెనూ ప్రకారం వారికీ కేటాయించిన భోజన విరామం లోనే భోజనాలు వడ్డించాలని ప్రిన్సిపాల్‌కు సూచించడం జరిగింది.కిచెన్ పరిసరాలు డైనింగ్ హాల్ ఎప్పటికప్పుడు ఈగలు దోమలు వాలకుండా క్రిమిసంహారక మందులతో శుభ్రం చేయాలనీ వర్కర్స్ కు సూచించడం జరిగింది.విద్యార్థులకు కేటాయించిన భోజన విరామం వరకు వంట పూర్తి చేసేలా చూడాలని కుక్, అసిస్టెంట్ కుక్ లకు సూచించడం జరిగింది.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచి గల ఆహారాన్ని అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పన్నూరు సర్పంచ్ చిందం మహేష్,కేజీబీవీ ప్రిన్సిపాల్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఉపాధ్యాయురాలు, విద్యార్థునులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చారు...12 వేల హామీ అమలు చేయాలి

## పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట మార్మోగిన ఆటో డ్రైవర్ల గళం:

## మద్దతు ప్రకటించిన కట్కూరి సందీప్



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆటో యూనియన్ డ్రైవర్లు శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన నెలకు రూ.12 వేల ఆర్థిక సాయం హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న డ్రైవర్ల కష్టాలను ప్రభుత్వం గుర్తించాలని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుని తక్షణమే వారి ఖాతాల్లో రూ.12 వేల చొప్పున జమ చేయాలని కోరారు. ఈ ధర్నాకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసిన కట్కూరి సందీప్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ఆయన, హామీ అమలయ్యే వరకు ఆటో డ్రైవర్ల పక్షాన గొంతు వినిపిస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని, ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కట్కూరి సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మలవారి శ్రీకాంత్, శంకర్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్పి కాలనీలో వ్యక్తి తలపై చెమ్మాస్‌తో దాడి, తీవ్ర గాయాలు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని సిఎస్పి కాలనీలో పాత వివాదాలు కాస్త దాడికి దారితీశాయి. నీలపు శంకర్, అతని కుమారులు పవన్, రోహిత్‌లు కలసి యారా అనిల్ కుమార్ అనే వ్యక్తిపై భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ నెల 19న తమను ఇష్టం వచ్చినట్లు తిట్టారని అనిల్ కుమార్ భార్య సుష్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, మనసులో పగ పెంచుకున్న నీలపు శంకర్, పవన్, రోహిత్‌లు ఆగస్టు 20 రాత్రి 8:30 గంటల ప్రాంతంలో అనిల్ కుమార్‌ను అడ్డుకున్నారు. చెమ్మాస్, కర్రలతో అతని తలపై తీవ్రంగా కొట్టడంతో రక్తగాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు బాధితుడిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఎ. ఇంద్రసేనారెడ్డి ఆసుపత్రిలోని బాధితుడి వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించారు. అక్కడికక్కడే ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ తయారు చేసి బాధితుడికి అందించి, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# మునిగేపల్లి ఫోటోగ్రాఫర్ అనంతుల రాంబాబు గౌడ్ కు ప్రతిష్టాత్మక అవార్డు



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 21:** ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అవార్డు దక్కించుకున్న మునిగేపల్లి ఫోటోగ్రాఫర్. 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ సెలబ్రేషన్స్ సందర్భంగా హుస్సేన్ ఖాన్ ఆర్ట్ ఫోటోగ్రఫీ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఫోటోగ్రాఫర్‌లకు నిర్వహించిన ఖమ్మం ఫోటోగ్రఫీ కాంటెస్ట్ -2026 బహుమతి ప్రదానం మంగళవారం సాయంత్రం ఖమ్మం ఎన్ జి ఓ భవనం నందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ కాంపిటీషన్ లో ఇరు రాష్ట్రాలకు చెందిన 122 మంది పాల్గొని 1072 ఫోటోలు పోటీ పడి నట్టు నిర్వాహకులు హుస్సేన్ ఖాన్ తెలిపారు. ఈ పోటీలు ఫోటోగ్రఫీ పిక్టోరియల్(బ్లాక్ అండ్ వైట్),కలర్, వెడ్డింగ్,ఫెస్టివల్,నేచర్, ప్రీ వెడ్డింగ్, 6 విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల , వీడియో గ్రాఫర్ల అవసరం ఈ రోజుల్లో తమకు చాలా అవసరం ఉందని ఎన్నో కేసులు సాల్వ్ కావడానికి వారు తీసిన ఫోటోలు, వీడియోలు ఉపయోగపడ్డాయి అని అన్నారు. ఫోటోగ్రాఫర్ లు టెక్నాలజీ లో ఎపుడుకపుడుమెరుగు పరుచుకుంటూ ఫోటోగ్రఫీ రంగం లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా,మునిగేపల్లి కి చెందిన ఫోటోగ్రాఫర్ అనంతుల రాంబాబు గౌడ్ ప్రీవెడ్డింగ్ విభాగం లో తీసిన " కాబోయే వధూవరులు ఇరువురు పడవలో ప్రయాణిస్తూ ఉన్నటువంటి ఫోటో " కు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్,షీల్డ్ అవార్డ్ గెలుపొందారు. మంగళవారం ఖమ్మం లో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకల సందర్భంగా ఖమ్మం అడిషనల్ డీయస్ పీ బొజ్జ రామానుజం చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అడిషనల్ డీసీపీ బొజ్జ రామానుజం, ఎచ్ కే ఆర్ట్ ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు హుస్సేన్ ఖాన్, తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ కే. హుస్సేన్, వనమాల శ్రీనివాస చారి, ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యకుడు మార్గని వెంకట్ తదితరులు పాల్గొన్నారు. 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకల సందర్భంగా నిర్వచిన పోటీల్లో అవార్డ్ గెలుచుకున్న అనంతుల రాంబాబు గౌడ్ ను ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, ఎచ్ కే ఆర్ట్ ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు హుస్సేన్ ఖాన్, ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ మరియు మునిగేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగా స్రవంతి - రవి గ్రామ పెద్దలు శ్రీ రామ వీరభద్రం, శ్రీ ముక్కా వీరయ్య చౌదరి , శ్రీ ముక్కా శ్రీనివాస్, శ్రీ రామా పూర్ణ, శ్రీ కాసుల కృష్ణ దితరులు అభినందించారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**లక్షెట్టిపేట, ఆగస్టు 20, (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళా శాల, లక్షెట్టిపేటలో బీకామ్, బీఎఫ్ఎస్ఐ కోర్సుకు అతిథి అధ్యాపకులుగా డిగ్రీలో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ మహాత్మా సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకు నేందుకు అభ్యర్థులు ఎంకామ్ సబ్జెక్టులో పీజీ పూర్తిచేసి 55 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుందన్నారు. పీహెచ్ఎ, నెట్, సెట్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, డిగ్రీలో బోధన అనుభవం ఉన్న వారికి వెయిటేజీ ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తు లను ఈనెల 27 గురువారం సాయంత్రం 4 గంటల్లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లక్షెట్టిపేట కార్యాలయంలో సమర్పించాలన్నారు. నియామకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళా శాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలకు లోబడి ఉంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బోనాలకు ఎమ్మెల్యే మల్లారెడ్డికి ప్రత్యేక ఆహ్వానం

## బోడుప్పల్ బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేత



**బోడుప్పల్:(ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్‌లో ఈ నెల 23న ఆదివారం నిర్వహించనున్న శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగకు హాజరుకావాలని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్‌లో జరగనున్న బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలకు ఆహ్వానిస్తూ మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పలువురు నాయకులు ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బంగారు మైసమ్మ బోనాల పండుగకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొనాలని వారు ఎమ్మెల్యేను కోరారు.బోడుప్పల్‌లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారం శ్రీధర్ గౌడ్, మైసగళ్ళ శ్రీకాంత్,ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎఫ్ డి ఫామ్‌ను లీజుకు కేటాయించాలి..

## మంత్రి శ్రీహరికి వినతి



**జమ్మికుంట ఆగస్టు 21 (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వాకిటి శ్రీహరి ని ఫిషరీస్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బండి మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో నిరుపయోగంగా ఉన్న ఎఫ్ ఎఫ్ డి ఫామ్‌ను చేప పిల్లల పెంపకం కొరకు లైవ్ ఫిష్ సెంటర్‌ను నడుపు కోవడానికి లీజుకు కేటాయించాలని మంత్రికి విన్నవించడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బండి మల్లేష్, ఫిషరీస్ కాంగ్రెస్ వీణవంక మండల చైర్మన్ ఎలవేణి సదయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కంచం గోపి



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** మధిర మండలం రాయపట్నం గ్రామంలో శుక్రవారం నాడు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కంచం గోపి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ యొక్క వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, నవశకం అధ్యక్షుడు మేకల రమేష్, గ్రామ పెద్దలు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# టి. డబ్ల్యూ. జె. ఎఫ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన

## పాదయాత్ర కు ఏఐపీకేఎంఎస్ సంపూర్ణ మద్దతు

## జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 21:** రాజ్యాలు మారిన. రాజులు మారిన జర్నలిస్టుల ( విలేకరుల) జీవితాలు మారటం లేదని పాలకులు స్వప్రయోజనాలు చూసుకుంటారు తప్ప ప్రాణాలకు తెగించి రాత్రి పగలు అనకుండా ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావట్లేదని సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. ఎన్నికలు రాగానే జర్నలిస్టులకు అది ఇస్తాం ఇది ఇస్తాం అని చెప్పి పబ్బం కడుపుకొని అధికారం రాగానే జర్నలిస్టు సమస్యల్ని పట్టించుకోని పాలకులు ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, వారి పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య. తిరగడానికి వాహనం ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యాల లాంటి కల్పించాలని, శుక్రవారం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ప్రముఖ ప్రత్యేక సంపాదకులు. జర్నలిస్టు అమరుడు సోయబుల్లాఖాన్ గ్రామం నుండి పాదయాత్ర చేస్తున్న జర్నలిస్టులకు ఏఐపీకేఎంఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. శుక్రవారం జరిగే పాదయాత్రకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు, మేధావులు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని వారి సమస్యలు పరిష్కరించే అంతవరకు అండగా ఉండాలని హక్కులు సాధించాలి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 21:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంఘం సహకారంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలు, నాల్సా (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) పథకాల గురించి వివరించారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితం, న్యాయం అందుబాటులో ఉండటం, భరణం, వేధింపులు లేని జీవితం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం, ఉచిత న్యాయ సహాయం, హెల్ప్ లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వయోవృద్ధుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రూపారెడ్డి మృతికి నివాళులర్పించిన మానకొండూర్ ట్రస్మా




**మానకొండూర్, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో నల్లగొండ జిల్లాలో దారుణ హత్యకు గురైన ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతి పట్ల సంతాపంగా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు రూపారెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించి మౌనం పాటించారు.అనంతరం చాణక్య ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల చేతిలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్యకు గురికావడం తమ హృదయాన్ని కలచివేసిందని, విద్యార్థులు ఇలా ఉన్మాదుల్లా తయారవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.చాలా ఏళ్ళ కిందట విద్యార్థుల ప్రవర్తన సరిగా లేకపోతే ఉపాధ్యాయులు మందలించినా, దండించినా పిల్లల భవిష్యత్తు కోసమేనని గుర్తించి తల్లిదండ్రులు పట్టించుకోలేదని,కాని నేడు తల్లిదండ్రుల అతి ప్రేమ మూలంగా విద్యార్థులకు తల్లిదండ్రులన్నా, గురువులన్నా చులకనా భావంపెరిగి చెడు వ్యసనాలకు బానిసలై ఉన్మాదుల్లా తయారవుతున్నారని, విద్యార్థులకు విద్య రావాలంటే బాధ్యత గురువులది కాగా,పిల్లలు పద్దతిగా పెరగే భాద్యత తల్లిదండ్రులదేని సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వం స్పందించే వరకు ప్రభుత్వ, ప్రైవేట్ అనే భేదం లేకుండా ఉపాధ్యాయులంతా ఐక్యతను పాటించాలని రవీందర్ రెడ్డి కోరారు.

# 22ఏ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**● తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి ● బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 22ఏ నిషేధిత భూములు జాబితా అక్రమాలు, అవకతవకలపై, వేలాది మంది రైతులు, భూ యజమానుల ఆస్తి హక్కులను కాలరాస్తున్న ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకొని, ఈ తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో బిజెపి శ్రేణులతో కలిసి ఉన్నత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన భారీ అవకతవకలను కేవలం పరిపాలనా తప్పిదంగా కాకుండా, ఒక వ్యవస్థీకృత కుట్రగా పరిగణించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.వేలాది మంది భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఈ భారీ కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మంత్రి పొంగులేటి కుటుంబ కంపెనీకి, ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి వేల కోట్ల విలువైన ప్రాపర్టీస్ బదిలీ అయిన ఉదంతంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. ధరణి, భూభారతి పోర్టల్స్‌లో గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు జరిగిన మార్పులు, చేర్పులపై డిజిటల్ ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలన్నారు. కరీంనగర్ జిల్లాలోని 22ఏ భూముల వివరాలను మండలం, గ్రామం, సర్వే నంబర్ల వారీగా బహిర్గతం చేసి పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. తప్పుగా నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేటు, పట్టా భూములను వెంటనే తొలగించి, బాధితులకు న్యాయం చేయడానికి ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం ఏర్పాటు చేయాలన్నారు రికార్డులను ఉద్దేశపూర్వకంగా మార్చిన అధికారులు, మధ్యవర్తుల పాత్రపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా బీజేపీ లేవనెత్తిన డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం




వెంటనే చర్యలు తీసుకోవాలని , సమస్య పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టకపోతే రైతుల తరఫున పోరాటం ఉధృతం చేస్తామని సాయిని మల్లేశం ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మోతే గంగారెడ్డి, కార్పొరేటర్ ఏ .పి.పి. చంద్ర, ఎన్నం ప్రకాష్, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, నాంపల్లి శ్రీనివాస్, అడిచర్ల రాజు, ముత్యాల జగన్ రెడ్డి, గుంజేటి శివ, జగదీశ్వరాచారి, వాసు, సుధాకర్ పటేల్ , కార్పొరేటర్ కె. పి. చంద్ర, ఎన్నం ప్రకాష్, మండల, జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, అవదుర్తి శ్రీనివాస్, కుంట తిరుపతి, కంది రాజిరెడ్డి, చింతం శ్రీనివాస్, మడి షెట్టి సంతోష్ కచకాయల రాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ

**● భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్**

**బోడుప్పల్:(ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ముక్కుపుడకను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న దంపతులు, కుటుంబ సభ్యులు ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించగా, ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న భక్తి, విశ్వాసంతో ముక్కుపుడకను సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మీత ఫృద్వీ యాదవ్, రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, రాసాల నర్సింగ్ రావు యాదవ్, రాసాల బాల మల్లేష్ యాదవ్,రాసాల శ్రీశైలం యాదవ్, రాసాల సత్యనారాయణ యాదవ్, రాసాల రమేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు దేవరకొండ వీరాచారి,సామల జయేందర్ రెడ్డి, జనిగె బంగారు యాదవ్, జనిగె అంజనేయులు యాదవ్, కొండా రాంచందర్ యాదవ్, రాపోలు శంకరయ్య, మన్నె ప్రభాకర్ రెడ్డి, యర్రగుండ్ల సత్యమూర్తి యాదవ్, కొత్త కిరణ్ గౌడ్, శ్రీరాముల జ్ఞానేశ్వర్, పన్నాల జనార్ధన్ రెడ్డి తదితరులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.







# దళితుల భమని నిరూపిస్తే మేమే దర్జాగా ఇస్తాం ఆస్తుల ధ్వంసం ఆలోచన మానుకోవాలి



**తిమ్మాపూర్, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేడు మహపాదయాత్ర ప్రకటించడంపై బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.పార్టీ బెజ్జంకి మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ....నేటి బిఆర్ఎస్ చేపట్టిన పాదయాత్రను ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రసమయి పౌల్ట్రీపై అసత్య ఆరోపణలు చేస్తూ మహ పాదయాత్ర చేస్తామనడం సమంజసం కాదని హితవు పలికారు.ప్రతిపక్షాలపై పాదయాత్ర చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నరో, ప్రతిపక్షంలో ఉన్నరో గుర్తుచేసుకోవాలన్నారు.ఫౌల్ట్రీ అనే రసమయి కుమారుడై అమిత్ సొంత వ్యాపారమని, అధికారుల నుండి పూర్తి వివరాలు సేకరించి దళితుల భమని నిరూపిస్తే దర్జాగా ఇస్తామని, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకుంటే పౌల్ట్రీ జోలికొస్తే బడితపూజ తప్పదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.గన్నేరువరం నుండి పొత్తూరు వరకు, గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డును కేసీఆర్ మంజూరు చేస్తే రసమయి బాలకిషన్ శంఖుస్థాపన చేశాడని అప్పటి నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను నానారకాలుగా ఇబ్బందులు పెడుతుందని,నేటి బిఆర్ఎస్ పాదయాత్ర విజయవంతం కావడంతో ఓర్వలేక రసమయి వ్యక్తిగత ఆస్తుల వరకు పాదయాత్ర చేస్తామని కాంగ్రెస్ ప్రకటించడం శోచనీయమన్నారు.అధికారంలో ఉండి పాదయాత్ర చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.అనవసరంగా కార్యకర్తలను బలిచేయకుండా కళ్యాణ లక్ష్మి, రైతు భీమా ఎత్తివేతపై పాదయాత్ర చేసి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని, అనవసరంగా వ్యక్తిగత దూషణలు చేస్తూ వ్యక్తిగత ఆస్తులను ధ్వంసం చేయాలన్న ఆలోచన మానుకుని ప్రజలకు అవసరమైన పనులు చేయలని హెచ్చరించారు.నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మహేందర్ రెడ్డి, ఎల శేఖర్ బాబు, ఎలుక దేవయ్య, దీటి రాజు, సుదర్శన్, రాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం..

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

# పార్థీనియశీ నిర్మూలనపై రైతులకు అవగాహన కార్యక్రమం



**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా వారు పార్టీనియం నిర్మూలన పై అవగాహన కార్యక్రమంను కల్వచెర్ల, రామగిరి లో శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. వెంకట రమేష్ సీనియర్ సైంటిస్ట్, హెడ్, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా, డా. వెంకన్న, సస్యరక్షణ విభాగం, డా. టి. వినోద్ కుమార్, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. కిరణ్ పిల్లి , మృత్తికాశాస్త్ర విభాగం పార్టీనియం వల్ల పంటలు, మనుషులు, జంతువులకు కలిగే నష్టాలను రైతులకు వివరించారు. పార్థీనియం అనే కలుపు మొక్క పత్తి, కంది పొలం గట్ల మీద అధికంగా ఉండి పంట దిగుబడిని 35 శాతం వరకు తగ్గిస్తుందని దీనితోపాటు పంటకు పోషకాలను నీటిని అందకుండా చేస్తూ ఎదుగుదలను అడ్డుకుంటుందని వివరించారు. అలాగే మనుషులకు, జంతువులకు పార్టీనియం వలన విషపూరిత ప్రభావాలు ఉంటాయని తెలిపారు. మనుషుల్లో అయితే చర్మ సంబంధిత ఎలర్జీలు, శ్వాస సంబంధిత సమస్యలు, పశువుల్లో పాలు చేదుగా మారే అవకాశం ఉన్నందున రైతులు ఎప్పటికప్పుడు వీటిని పూత రాకముందే తీసివేసి ఖాళీ ప్రదేశాల్లో వీటిని తగులబెట్టి శాశ్వతంగా నిర్మూలన చేయాలి, లేనిచో ఈ కలుపు మొక్క పుప్పొడి వేల సంఖ్యలో విత్తనాలను వెదజల్లుతూ పంటకి తీవ్ర నష్టం చేకూరుస్తుంది. రసాయనిక పరంగా నిర్మూలన చూసినట్లయితే 2, 4డి, గ్లైఫోసిట్ వంటి మందులతో దీనిని నిర్మూలించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, డా. వెంకన్న, డా. వినోద్ కుమార్, డా. కిరణ్ పిల్లి, అరవింద్ వ్యవసాయ విస్తరణ అధికారీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దూలపల్లిలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్....




**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 21: దూలపల్లి:** ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిగ్నల్స్ పనిచేయకపోవడంతో వాహనాలు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తూ కూడళ్ల వద్ద గందరగోళం నెలకొంటోంది. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో సమస్య మరింత తీవ్రంగా ఉంటోందని వాహనదారులు చెబుతున్నారు. సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఇబ్బందులు ఏర్పడటంతోపాటు ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సిగ్నల్స్‌కు మరమ్మతులు చేసి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి జాతీయస్థాయి రాకెట్బాల్ పోటీలకు అర్హత



**కరీంనగర్ టౌన్, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వివిధ క్రీడల పోటీలలో పాల్గొని వారి యొక్క సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు చాలా వస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి జాతీయస్థాయి రాకెట్బాల్ పోటీలకు అర్హత సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినటువంటి రాకెట్బాల్ పోటీలలో పాల్గొనడమే కాకుండా ప్రతిభను చాటాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించినటువంటి ఈ పోటీలలో అసమాన ప్రతిభను చాటి త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని చెప్పారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి పెడతామని, వారికి అన్ని రకాలుగా వనరులు కల్పించి ప్రోత్సాహం అందించడంతో పాటు వివిధ స్థాయిలలో నిర్వహింంబడేటటువంటి వివిధ రకాల పోటీలకు సైతం ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రేరేపించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ క్రీడ వేగవంతమైన ఇండోర్ క్రీడని, నాలుగు గోడలున్న కోర్టులో ఈ క్రీడను ఆడతారని ఈ క్రీడలో సర్వ్, రిటర్న్ షాట్, ప్లేస్మెంట్, ఫోటో వర్క్, ముఖ్యమైన నైపుణ్యాలని అమెరికాలో ఈ క్రీడకు చాలా ఆదరణ ఉన్నదని ఇతర దేశాలలో కూడా క్రమంగా ప్రాచుర్యం పొందుతుంది అని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా శివారులో గల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించినటువంటి అంతర్ జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి నాగ విగ్నేష్, 9వ తరగతి, అసమాన ప్రతిభను కనబరిచి త్వరలో తమిళనాడులో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్ టౌన్, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సభ్యులు అందరూ కలిసి నూతన బాధ్యులను ఉత్సాహంగా ఎంపిక చేశారు.నూతన కార్యవర్గ వివరాలు అధ్యక్షులు సయ్యద్ మొహ్సిన్ అహ్మద్జనరల్, సెక్రటరీ వి.అశోక్, కోశాధికారి వర్ణ శ్రావణ్ రెడ్డి,ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి అసోసియేషన్ సభ్యులు ఘనంగా అభినందనలు తెలిపారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## ఇల్లంతకుంట ఠాణా అమీన్ సాబ్‌గా ఎం.ఉపేంద్ర చారి



**ఇల్లంతకుంట, ఆగస్టు21(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ నూతన అమీన్ సాబ్(ఎస్ఐ)గా ఉపేంద్ర చారి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. సాదారణ బదిలీల్లో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిరిసిల్ల అశోక్ తంగళ్ళపల్లికి బదిలీ కాగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపేంద్ర చారి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో జగిత్యాల జిల్లాలో గొల్లపల్లి, బుగ్గారం, మల్యాల కరీంనగర్ లోని చొప్పదండి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో ఉపేంద్ర చారి ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇల్లంతకుంటలో భాద్యతలు స్వీకరించిన అనంతరం ఉపేంద్ర చారి మాట్లాడుతూ.... ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడుతూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## కర్ర రాజశేఖర్‌కు వెలిచాల రాజేందర్‌రావు పరామర్శ



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్)** అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ మాతృమూర్తి కర్ర లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు శుక్రవారం సాయంత్రం శనిగరంలోని వారి నివాసానికి వెళ్లి రాజశేఖర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, అనంతుల రమేశ్ తదితరులు పాల్గొని లక్ష్మీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు.

## రామగిరి మండల కళాకారుల కార్యవర్గం నియామకం



**రామగిరి, ఆగస్టు 21(ది క్రైమ్ న్యూస్):-** పెద్దపెల్లి జిల్లాలోని నందన గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా అన్ని మండలాల అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శుల, కోశాధికారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. దీనిలో భాగంగా రామగిరి మండలం కళాకారుల అధ్యక్షులుగా వేగోలపు కృష్ణ స్వామి గౌడ్ రత్నాపూర్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి కిషోర్ గౌడ్ లద్నాపూర్, కోశాధికారిగా ఉడుత ముకుందం యాదవ్ పన్నూరు ఎన్నికైనట్టు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి సంపత్ గౌడ్ కార్యవర్గం ప్రకటించారు.

# 199 సర్వే నంబర్‌పై అధికారుల నిర్ణయంపై ఉత్కంఠ

## ● స్టేడియమా.. డబుల్ బెడ్‌రూం ఇళ్లా? అధికారులు ఏం చేస్తారోనని ఎదురుచూస్తున్న జమ్మిగడ్డ ప్రజలు





**మేడ్చల్, ఆగష్టు 21(ది క్రైమ్ న్యూస్):** కాప్రా సర్కిల్ జమ్మిగడ్డలోని 199 సర్వే నంబర్ ప్రభుత్వ భూమి వినియోగంపై ప్రస్తుతం స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ స్థలంలో స్టేడియం నిర్మించాలని ఒక వర్గం డిమాండ్ చేస్తుండగా, మరోవైపు స్మశాన వాటికకు స్థలం కేటాయించిన అనంతరం మిగిలిన భూమిలో పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మరో వర్గం చెబుతోంది. దీంతో 199 సర్వే నంబర్ భూమిపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. 199 సర్వే నంబర్‌లో గతంలో సుమారు 12 ఎకరాల భూమిని స్టేడియం నిర్మాణం కోసం కేటాయించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో సరైన క్రీడా మైదానం లేకపోవడంతో అప్పట్లో స్టేడియం కోసం భూమిని కేటాయించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన నిర్ణయంగా భావించారు. మాజీ హోం మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ హయాంలో ఈ స్థలాన్ని స్టేడియం కోసం కేటాయించిన విషయాన్ని కూడా స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయితే కాలక్రమంలో ఈ 12 ఎకరాల భూమిలో కొంత భాగం ఆక్రమణలకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్న సమయంలో అధికారులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సుమారు 9 ఎకరాల 22 గుంటల భూమి మాత్రమే మిగిలిందని, అది కూడా స్టేడియం నిర్మాణానికి అనువైన డైమెన్షన్‌లో లేదని స్థానికులు చెబుతున్నారు. ఇదే సమయంలో జమ్మిగడ్డ స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలన్న డిమాండ్‌తో స్థానికులు సుదీర్ఘకాలంగా పోరాటం చేశారు. ప్రస్తుతం స్మశాన వాటికకు స్థలం కేటాయించే ప్రక్రియ ముందుకు సాగడంతో మిగిలే ప్రభుత్వ భూమి ఎంత అనే అంశంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. స్మశాన వాటికకు అవసరమైన స్థలాన్ని కేటాయించిన తర్వాత మిగిలిన భూమిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టాలనే ఆలోచన తెరపైకి వచ్చింది. స్మశాన వాటిక పరిరక్షణ కన్వీనర్ తాడూరి గగన్‌కుమార్ మాత్రం ప్రస్తుత పరిస్థితుల్లో పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లు ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు స్థానికులు పోరాటం చేశారని, ప్రస్తుతం మిగిలిన భూమినైనా ప్రభుత్వం తన ఆధీనంలో ఉంచుకుని పేదలకు ఇళ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. స్మశాన వాటికకు స్థలం కేటాయించడంతో స్థానికుల సుదీర్ఘకాల సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఏర్పడిందని చెప్పారు. అదే సమయంలో మిగిలిన ప్రభుత్వ భూమి కూడా భవిష్యత్‌లో ఆక్రమణలకు గురికాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. పేదల కోసం ఇళ్లు నిర్మించడం ద్వారా ప్రభుత్వ భూమి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్ 199 సర్వే నంబర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ ప్రతిపాదనను విరమించుకుని స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో యువతకు సరైన క్రీడా మైదానం లేకపోవడంతో 199 సర్వే నంబర్ స్థలాన్ని స్టేడియం కోసం వినియోగించాలని కోరుతున్నారు. స్టేడియం నిర్మిస్తే క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడల్లో యువత సాధన చేసేందుకు అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. క్రీడా మైదానం అందుబాటులోకి రావడం వల్ల యువత ఆరోగ్యకరమైన జీవనశైలికి అలవాటు పడటంతో పాటు క్రీడల్లో ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూమిని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వినియోగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే స్థలంపై రెండు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వే నంబం మొత్తం విస్తీర్ణం, గతంలో కేటాయించిన భూమి, ప్రస్తుతం మిగిలిన భూమి, ఆక్రమణలకు గురైన ప్రాంతం, స్మశాన వాటికకు కేటాయించాల్సిన స్థలం తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది. ప్రజల అవసరాలు, భవిష్యత్ తరాల ప్రయోజనాలు, పేదల ఇళ్ల అవసరం, క్రీడా సదుపాయాల అవసరం, స్మశాన వాటిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని అధికారులు తుది నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా మిగిలిన ప్రభుత్వ భూమి ఇకపై ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా హద్దులు నిర్ణయించి రక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం 199 సర్వే నంబర్ భూమి విషయంలో అధికారుల నిర్ణయం కోసం జమ్మిగడ్డ ప్రజలు ఎదురుచూస్తున్నారు. స్టేడియం నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తారా.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి భూమిని కేటాయిస్తారా.. లేక స్మశాన వాటిక, పేదల ఇళ్లు, క్రీడా సదుపాయాలను సమన్వయం చేస్తూ ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపుతారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారులు తీసుకునే నిర్ణయమే 199 సర్వే నంబర్ భూమి భవిష్యత్‌ను నిర్ణయించనుంది.

# కాప్రా ప్రాంతాల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

## ● పారిశుధ్య నిర్వహణపై ఆగ్రహం.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





**మేడ్చల్, ఆగష్టు 21( ది క్రైమ్ న్యూస్):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, అక్రమ నిర్మాణాలు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, ట్రేడ్ లైసెన్సులు, పచ్చదనం తదితర అంశాలపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాప్రా మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్, మహేష్‌నగర్, అమలానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. సంబంధిత విభాగాల అధికారులకు అక్కడికక్కడే పలు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో భాగంగా రోడ్లపై, రోడ్డు పక్కన, డివైడర్లు, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. కేబుల్ వైర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు పనులపై ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఎఫ్ఏ వంశీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడిని అక్కడి నుంచి మార్చి, గతంలో అదే ప్రాంతంలో పనిచేసిన ఇన్‌చార్జ్ ఎస్ఎఫ్ఏ అంజలిని నియమించాలని డిప్యూటీ కమిషనర్ రవీంద్ర సాగర్‌ను ఆదేశించారు. రోడ్ నంబర్ 3, అమలానగర్‌లోని నిఖిల్ బాయ్స్ హాస్టల్‌ను కమిషనర్ తనిఖీ చేశారు. పార్కింగ్ ఏరియాను కవర్ చేస్తూ కిచెన్, ఆఫీస్ రూమ్ నిర్మించిన విషయాన్ని గుర్తించారు. పార్కింగ్ స్థలాన్ని నిర్మాణాలకు వినియోగించడంపై సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అయ్యప్ప స్వామి టెంపుల్ రోడ్డులో రోడ్డు వంపుగా ఉండటంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్న అంశాన్ని పరిశీలించారు. రోడ్డు పరిస్థితిని సరిచేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాధిక మల్టీప్లెక్స్ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ ఫుట్‌పాత్‌ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ సామగ్రిని ఎక్కువ రోజులు రోడ్లపై ఉంచిన విషయాన్ని కూడా గుర్తించారు. ఫుట్‌పాత్‌లు, రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం, నిర్మాణ సామగ్రిని రోడ్లపై నిల్వ చేయడాన్ని అనుమతించవద్దని సంబంధిత టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లముందు పచ్చదనం పెంచేందుకు ఏర్పాటు చేసిన ప్లాంట్‌బాక్స్‌లను కమిషనర్ పరిశీలించారు. ప్లాంట్‌బాక్స్‌లు ఏర్పాటు చేసి వాటిలో మొక్కలు లేకపోవడంపై ఇంటి యజమానులను పిలిపించి మాట్లాడారు. మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసిన ప్లాంట్‌బాక్స్‌లలో తప్పనిసరిగా మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటేలా ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని యూబీడీ అధికారులను ఆదేశించారు. పలు ప్రాంతాల్లోని దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు షాపు యజమానుల వద్ద ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్సిపల్ నిబంధనలను వ్యాపారులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. తనిఖీల సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో కమిషనర్ మాట్లాడి వారికి అందుబాటులో ఉన్న పనిముట్లు, అవసరమైన మెటీరియల్, వాటిని నిల్వ చేసే విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉండేలా చూడాలనిఅధికారులకుసూచించారు.ప్రతిప్రాంతంలోపారిశుధ్య పనులనునిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, మౌలిక వసతులు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి అధికారి, ఉద్యోగి తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించివెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీంద్ర సాగర్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ, యూబీడీ విభాగాలఅధికారులు, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, స్థానికరెసిడెన్షియల్ వెల్ఫేర్‌అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, పాల్గొన్నారు.

# పత్రికల్లో వచ్చినా.. అధికారుల్లో చలనం లేదు

## ఫోన్ చేసినా స్పందన కరువు.. మంజీరా నీరు వృథా, రోడ్లపై మురుగు నీరు.. కాప్రాలో ప్రజల ఆగ్రహం





**మేడ్చల్ ఆగష్టు 21(ది క్రైమ్ న్యూస్ ):** కాప్రా సర్కిల్ పరిధిలో వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తాగునీరు, డ్రైనేజీ సమస్యలు తప్పడం లేదు. ఒకవైపు మంజీరా పైప్‌లైన్ లీకేజీలతో వేలాది లీటర్ల తాగునీరు రోడ్లపై వృథాగా పారుతుండగా.. మరోవైపు పలు కాలనీల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతూ మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. సమస్యలపై వివిధ దినపత్రికల్లో పలుమార్లు కథనాలు ప్రచురితమైనా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వివరించినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. కాప్రా డివిజన్‌లోని కాప్రా మండల కార్యాలయం నుంచి ఎల్లారెడ్డిగూడకు వెళ్లే మార్గంలో నోబుల్ స్కూల్ దాటిన తర్వాత ఉన్న నాలా బ్రిడ్జిపై కొంతకాలంగా మంజీరా పైప్‌లైన్ లీకేజీ కొనసాగుతోంది. పైప్‌లైన్ నుంచి భారీగా నీరు బయటకు రావడంతో నిత్యం వేలాది లీటర్ల తాగునీరు వృథాగా నేలపాలవుతోంది. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో విలువైన నీరు ఇలా రోడ్లపైకి వచ్చి వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. లీకేజీని అరికట్టేందుకు వాటర్ వర్క్స్ అధికారులు అక్కడ మరమ్మతులు చేపట్టినట్లు భారీ కేడ్లు ఏర్పాటు చేసి వదిలేశారని, పూర్తిస్థాయిలో పనులు చేపట్టకపోవడంతో సమస్య అలాగే కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైప్‌లైన్ నుంచి నిరంతరం నీరు రోడ్డుపైకి చేరుతుండటంతో ఇటీవల నిర్మించిన నూతన బ్రిడ్జి కూడా కొంతమేర దెబ్బతింది. రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది. జైజవాన్ కాలనీ ఎదురుగా ఉన్న కాప్రా డివిజన్‌లోని వినాయక్‌నగర్, వినాయక్‌నగర్ ఫేజ్--2, హరిత ఎన్‌క్లేవ్, శ్రీ సాయినగర్ కాలనీల ప్రధాన ద్వారాల వద్ద డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. ప్రధాన రహదారికి ఆనుకుని సుమారు 100 మీటర్ల మేర డ్రైనేజీలు తరచూ పొంగిపొర్లుతున్నాయి. మలమూత్రాలతో కూడిన మురుగు నీరు రోడ్లపైకి చేరి చిన్నచిన్న మడుగులుగా మారుతోంది. దీంతో కాలనీలకు రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ ఇదే మార్గం గుండా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. మురుగు నీటిని దాటుకుంటూ వెళ్లాల్సి రావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దుర్వాసనతో పరిసర ప్రాంతాల్లో నివసించలేని పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు సైతం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసీఐఎల్ చౌరస్తాలోని తులసి ఆసుపత్రి సమీపంలోనూ చాలాకాలంగా డ్రైనేజీ సమస్య కొనసాగుతోంది. డ్రైనేజీ పొంగిపొర్లడంతో మురుగు నీరు కాలనీ రోడ్లపై ప్రవహిస్తోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. మురుగు నీరు రోడ్లపై నిలిచి ఉండటంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా సర్కిల్‌లో నెలకొన్న మంజీరా పైప్‌లైన్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యలపై వివిధ దినపత్రికల్లో ఇప్పటికే పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు స్థానికులు ఫోన్ ద్వారా కూడా పలుమార్లు సమాచారం అందించారు. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినా, ప్రజలు ఫిర్యాదులు చేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. సమస్యలు తలెత్తినప్పుడు తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్క్స్ అధికారులు కాప్రా సర్కిల్‌లోని సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంజీరా పైప్‌లైన్ లీకేజీలను పూర్తిస్థాయిలో అరికట్టాలని కోరుతున్నారు. అలాగే పొంగిపొర్లుతున్న డ్రైనేజీలను శాశ్వతంగా పునరుద్ధరించి రోడ్లపై మురుగు నీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు వెంటనే స్పందించాలని పలు కాలనీల ప్రజలు కోరుతున్నారు.

# ఆటో కార్మికుల సమస్యలపై చలో కలెక్టరేట్

## ఆటో ర్యాలీకి నేతృత్వం వహించిన వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పిలుపుతో శుక్రవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని చౌరస్తా నుంచి వ్యాల్ల హరీష్ రెడ్డి, ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.12 వేల జీవనభృతి, ఆటోనగర్ల ఏర్పాటు వంటి పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీల అమలుపై ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యాల్ల హరీష్ రెడ్డి, మంద రవికుమార్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రధాన డిమాండ్లు ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నష్టపరిహారం, నెలవారీ రూ.12 వేల జీవనభృతి, రూ.1,000 కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గింపు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక భీమా, అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ ట్యాక్సీలపై నిషేధం, రైల్వే స్టేషన్లు--బస్టాండ్ల వద్ద అధికారిక ఆటో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, 50 ఏళు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ.10 వేల గౌరవ పెన్షన్, ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాల నియంత్రణ, గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో మీటర్ రేట్ల పెంపు, ఆటోలకు స్టేట్ పర్మిట్, ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు స్థలాలు--ఇళ్ల నిర్మాణం, ఆటో కార్మిక రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించడం తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో 24 తారీకు నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగంది

# క్రమశిక్షణ, శారీరక దారుఢ్యానికి క్రీడలే మార్గం

## రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

## కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలు గోదావరిఖనిలో ప్రారంభం





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం మరియు సమష్టి తత్వం ఎంతో అవసరమని, అందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సీఓ క్లబ్ వేదికగా నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 కాళేశ్వరం జోన్ క్లస్టర్--జ పోటీలకు ఆయన శ్రీకారం చుట్టారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది క్రీడాస్ఫూర్తితో నిరంతర సాధన చేస్తూ తమ లోపాలను సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో రామగుండం, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఓపెన్ తో పాటు 18--30, 40o, 50o వయోవర్గాల్లో షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్ మ్యాచ్‌లలో పాల్గొంటున్నారు. విజేతలను వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ పోలీస్ అకాడమీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, పెద్దన్న, రమేష్, మల్లేశం, ఆర్ఎస్ఐలు వెంకట్, శివ తదితరులు ఉన్నారు.

# కీసరలో ఘోర రోడ్డు ప్రమాదం..

## ముగ్గురికి తీవ్ర గాయాలు



**మేడ్చల్, ఆగష్టు 21(ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసరలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కీసరగుట్ట కమాన్ సమీపంలోని సిమెంట్ బ్రిక్స్ కంపెనీ వద్ద రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదంలో గాయపడిన ముగ్గురూ అంకిరెడ్డిపల్లికి చెందినవారిగా గుర్తించారు. వీరు కీసరలోని రా స్టూడియోలో పనిచేస్తున్నట్లు తెలిసింది. రెండో షిఫ్ట్ డ్యూటీకి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరిన సమయంలో కీసరగుట్ట కమాన్ సమీపంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ముగ్గురూ రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను కీసరలోని భాను ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరించారు. డీసీఎం వాహనం రోడ్డుపై ఎందుకు నిలిపి ఉంచారు, ద్విచక్ర వాహనం ఏ వేగంతో ప్రయాణిస్తోంది, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ

## స్పోర్ట్స్

భారత్?కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్?లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్? తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్?దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్?ను 21-16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్?లో భారత జోడీ సూపర్ కమ్?బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్?కు దిగింది. మ్యాచ్?లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్?ను ట్రీసా- గాయత్రి ద్వయం 21-15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్? ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్?ను 21-13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16-21, 21-15, 21-13 తేడాతో




విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్?కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా - అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా - గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహబిలిటేషన్?కు వెళ్లింది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఇటీవల ఇండోనేసియా ఓపెన్?లో ఈ ద్వయం మళ్లీ బరిలోకి దిగింది. ఆపై యూఎస్ ఓపెన్, ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పైన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో విజేతగా నిలిచింది. ఇప్పుడు వరల్డ్? ఛాంపియన్స్?షిప్స్?లోనూ పతకం ఖాయం చేసుకుంది.



## జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచకప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించాలని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.

## నెట్స్‌లో స్పిన్నర్లను ఎదుర్కొన్న గిల్.. కుల్దీప్, రాహుల్ డుమ్మా..!

గాలే టెస్టులో విజయంతో జోరుమీదున్న భారత జట్టు సిరీస్ లక్ష్యంగా పెట్టుకుంది. కొలంబోలో ఆగస్టు 23 నుంచి మొదలయ్యే రెండు టెస్టుకు పక్కాగా సిద్ధమవుతోంది టీమిండియా. శ్రీలంక స్పిన్నర్లను ధీటుగా ఎదుర్కొనేందుకు భారత ఆటగాళ్లు నెట్స్‌లో సాధన చేశారు. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎడమ చేతివాటం స్పిన్నర్ల బంతులను ఎదుర్కొన్నాడు. కొలంబో టెస్టుకు మరొక్క రోజే ఉంది. తొలి పోరులో 165 పరుగులతో గెలుపొందిన భారత జట్టు.. ఇక్కడా విజయమే లక్ష్యంగా ఆడనుంది. అయితే.. దెబ్బతిన్న సింహంలా ఉన్న లంకను మరోసారి నిలువరించేందుకు వ్యూహాత్మకంగా సిద్ధమవుతోంది టీమిండియా. గాలేలో రెండు ఇన్నింగ్స్‌ల్లో 16, 8 పరుగులతో విఫలమైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రధానంగా స్పిన్నర్లతో బౌలింగ్ చేయించుకున్నాడు. లంక స్పిన్నర్ ప్రభాత జయసూర్య ఓవర్లో రెండుసార్లు ఔటైన గిల్.. శుక్రవారం నెట్స్‌లో స్పిన్నర్లను ఆడుతూ కొలంబో టెస్టు ముందు ఆత్మవిశ్వాసం పెంచుకున్నాడు. అయితే.. ఓపెనర్ కేఎల్ రాహుల్, మణికట్టు మాంత్రికుడు కుల్దీప్ యాదవ్ మాత్రం నెట్స్ సెషన్‌లో కనిపించలేదు. దాంతో.. కొలంబో టెస్టుకు కుల్దీప్‌ను నిజంగానే పక్కన పెట్టేస్తారా?.. సరాన్ష్ జైన్‌కు డెబ్యూట్ క్యాప్ అందిస్తారా? అనేది ఉత్కంఠ రేపుతోంది.





## తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం దిశగా పాకిస్థాన్

### పెవిలియన్‌కు క్యూ కట్టిన పాక్ బ్యాటర్లు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో 238 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్.. 76 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ జట్టు ఇంకా 160 ప్లస్ రన్స్ వెనుకంజలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లు జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, ఓలీ రాబిన్సన్ నిప్పులు చెరగడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. షాన్ మసూద్(29) క్రీజులో నిలబడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని జోష్ టంచ్ పెవిలియన్ చేర్చాడు. అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), కెప్టెన్ సల్మాన్ అఘా(4) కూడా వెనుదిరగడంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో మహమ్మద్ రిజ్వాన్(8 బ్యాటింగ్)తో పాటు అలి ఉస్మాన్(2 బ్యాటింగ్) ఉన్నాడు. మరో సెషన్నర ఆట మిగిలి ఉండగా.. మూడో రోజు ఆటలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలనుంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలవ్వనుంది. అంతుకుముందు 366/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోర్డాన్ కాక్స్(73), కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), డాన్ లారెన్స్ సత్తా చాటారు. పాక్ బౌలర్లలో అలి ఉస్మాన్(5/95) ఐదు వికెట్లు తీయగా.. ఖుర్రమ్ షెహ్‌జాద్(3/133) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ అలీ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. అబ్దుల్లా షఫీక్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇమామ్ ఉల్ హక్(42) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(5/51), జోష్ టంగ్(5/46) ఐదేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. గాయంతో బాబర్ ఆజామ్ ఈ మ్యాచ్‌కు దూరమవ్వడంతో పాక్ బ్యాటింగ్ లైనప్ బలహీనంగా మారింది. ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలబడలేకపోయాడు. మరోవైపు జో రూట్ అరుదైన ఘనత నమోదు చేశాడు. క్రీజులో పాతుకుపోయి ఆడిన రూట్ 112 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 66 రన్స్ చేసి పెవిలియన్ కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌తో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఇండియన్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ 68 ఫిఫ్టీల రికార్డును రూట్ సమంగా చేసి, చరిత్రకెక్కాడు. వెస్టిండీస్ గ్రేట్ శివనారాయణ్ చంద్రపాల్ 66 ఫిఫ్టీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్, ఇండియా దిగ్గజం రాహుల్ ద్రవిడ్ 63 ఫిఫ్టీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కెప్టెన్‌గా 42వ సారి యాభై ప్లస్ స్కోరు సాధించిన రూట్ ఈ జాబితాలో ఐదో స్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ 61 స్కోర్లతో టాప్ స్థానం దక్కించుకున్నాడు.

## యూఎస్ ఓపెన్ నుంచి వైదొలిగిన మాజీ ఛాంపియన్.. కారణమిదే..!

ప్రతిష్ఠాత్మక యూఎస్ ఓపెన్ నుంచి పురుషుల సింగిల్స్ ఫేవరెట్ జనిక్ సినర్ వైదొలిగాడు. అమెరికా వేదికగా జరిగే ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో తాను ఆడడం లేదని శుక్రవారం వెల్లడించాడీ ప్రపంచ నంబర్ 1 ఆటగాడు. ఇటీవల సిన్సినాటి ఓపెన్‌లో గాయపడిన అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. దాంతో, గాయం నుంచి కోలుకొని ఎంట్రీ ఇస్తున్న కార్లోస్ అల్కరాజ్, సినర్ మధ్య మరోమారు అసలైన టెన్నిస్ సమరం చూడాలనుకున్న అభిమానులు షాక్‌లో ఉండిపోయారు. యూఎస్ ఓపెన్ ఆరంభానికి ముందే స్టార్ ఆటగాడు జనిక్ సినర్ షాకిచ్చాడు. ఊహించినట్టు అతడు ఈ మెగా ఈవెంట్‌కు దూరమయ్యాడు. ఇటీవల సిన్సినాటి ఓపెన్‌లో గాయపడిన అతడు ఈ గ్రాండ్‌స్లామ్‌లో ఆడడం లేదని స్పష్టం చేశాడు. కుడి మోకాలి గాయం కారణంగానే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పాడు నంబర్ 1 ప్లేయర్. రెండేళ్ల క్రితం ఇదే వేదికపై సగర్వంగా ట్రోఫీని ముద్దాడు సినర్.'యూఎస్ ఓపెన్‌లో ఆడేందుకు నా బృందం, వైద్య సిబ్బందితో కలిసి నేను తీవ్రంగా ప్రయత్నిస్తున్నా. కానీ, చివరికి కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది యూఎస్ ఓపెన్‌లో నేను ఆడడం లేదు. మాంటేకార్లో ఈవెంట్‌లో ఆడుతుండగానే.. నా కుడి మోకాలి గాయం తీవ్రత తెలిసింది. పూర్తిగా కోలుకునేందుకు మరింత సమయం పట్టనుంది. టోర్నీ నుంచి వైదొలుగుతున్నందుకు నిరాశ చెందుతున్నా. నా హృదయంలో న్యూయార్క్‌కు ప్రత్యేక స్థానముంది. మళ్లీ మీ అందరిని కలిసేందుకు, ఇక్కడ ఆడేందుకు నేను ఆతృతగా ఉన్నా' అని సినర్ పేర్కొన్నాడు. మరోవైపు గాయంతో ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్‌కు దూరమైన అల్కరాజ్.. యూఎస్ ఓపెన్‌లో పోటీపడుతున్నాడు. ఆగస్టు 23 నుంచి ఈ మెగా టోర్నీ మొదలవ్వనుంది.

# సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్?షిప్?లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్?లో సాత్విక్- చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్-వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్?లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్?షిప్స్?లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్-చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్?తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్? హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21- 18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్?బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్?ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్?కు అర్హత సాధించడమే



కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్?లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్?లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్?లో ఓడిపోయింది.

# విశ్వేజి



## బొప్పాయితో ఈ సీడ్స్ కలిపి తీసుకుంటే మీ శక్తి రెట్టింపు.. రెచ్చిపోతారు ఇక!

ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ప్రతి ఒక్కరికీ ప్రకృతి ఎన్నో అద్భుతమైన వరాలను అందిస్తోంది. అలాంటి వాటిలో బొప్పాయి, చియా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి రెండూ విడివిడిగా ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. మరి ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే మీ శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసా? ఇది నిజంగా ఒక అద్భుతమైన ఆరోగ్య కలయిక అని చెప్పవచ్చు! జీర్ణక్రియకు ఊతం: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడమే కాకుండా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఈ రెండూ కలిసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఆహారం నుండి పోషకాలు బాగా గ్రహించబడేలా చేస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. శక్తిని పెంచే సహజ వనరు: ఉదయం బొప్పాయి , చియా విత్తనాలను కలిపి తీసుకుంటే రోజంతా మీకు కావాల్సిన శక్తి లభిస్తుంది. బొప్పాయిలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఆ శక్తిని ఎక్కువసేపు నిలబెడతాయి. దీంతో మీరు నీరసంగా అనిపించకుండా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ కలయిక ఒక గొప్ప వరం. చియా విత్తనాలు నీటిని పీల్చుకొని కడుపులో ఉబ్బినట్లుగా అనిపిస్తాయి. దీనివల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు, మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు. బొప్పాయిలో ఉండే తక్కువ కేలరీలు , ఫైబర్ బరువు నియంత్రణకు తోడ్పడతాయి. %ూశ్రీంశీ =ఝుఃు% ఈ అలవాట్లను మార్చుకోకపోతే.. డాక్టర్లు కూడా మిమ్మల్ని రక్షించలేరు! గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ రెండూ కలిసి మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి మెరుగు: బొప్పాయిలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి కాంతివంతంగా చేస్తాయి. ఎముకలను దృఢంగా చేస్తుంది: చియా విత్తనాల్లో కాల్షియం, ఫాస్పరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేయడానికి, ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే విటమిన్ కె కూడా ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! ఈ అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి బొప్పాయి ముక్కలను, నానబెట్టిన చియా విత్తనాలను కలిపి నేరుగా తీసుకోవచ్చు లేదా స్మూతీస్, సలాడ్లలో కలుపుకొని తినవచ్చు. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి బొప్పాయి, చియా విత్తనాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. ఇది మీ శరీరానికి అందించే ఒక అద్భుతమైన బహుమతి. అయితే, ఏదైనా కొత్త ఆహారాన్ని ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.


## రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే..



### రోజూ తింటే మీ శక్తి రెట్టింపు!

సగ్గుబియ్యం.. చాలామందికి ఇష్టమైన ఆహారం. వీటిని పాయసం, కిచిడీ, వడలు వంటి వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. సగ్గుబియ్యం చూడటానికి తెల్లగా గుండ్రంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శక్తిని పెంచుతుంది: సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శారీరక శ్రమ చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి ఇది ఒక మంచి ఆహారం. సగ్గుబియ్యం తేలికగా జీర్ణమవుతుంది. కాబట్టి కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. ఇన్నర్ వేర్ చూపించిన కీర్తి సురేశ్ ..జాకెట్ ఓపెన్ చేసి మరీ రచ్చ ఎముకలను బలంగా చేస్తుంది: సగ్గుబియ్యంలో కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ కె వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి సహాయపడతాయి. పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా మంచి ఆహారం. ఎముకల సాంద్రతను పెంచడానికి సగ్గుబియ్యం ఉపయోగపడుతుంది. దీనిలో కేలరీలు అధికంగా ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. బలహీనంగా ఉన్నవారు సగ్గుబియ్యంతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బరువును పొందవచ్చు. రక్తపోటును నియంత్రిస్తుంది: సగ్గుబియ్యంలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా అవసరం. ఇది పుట్టబోయే బిడ్డలో జన్యుపరమైన లోపాలను నివారిస్తుంది. గర్భిణీ స్త్రీలు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. శరీరానికి చలువ చేస్తుంది: సగ్గుబియ్యం శరీరానికి చలువ చేస్తుంది. వేసవి కాలంలో దీనిని తీసుకోవడం వల్ల శరీరం వేడి నుండి ఉపశమనం పొందుతుంది. సగ్గుబియ్యం పాయసం, సగ్గుబియ్యం జావ వంటివి వేసవిలో తీసుకోవడానికి మంచి ఎంపికలు. సగ్గుబియ్యంలో ప్రోటీన్లు కూడా ఉంటాయి. ఇవి కండరాలను బలపరచడానికి సహాయపడతాయి. వ్యాయామం చేసేవారికి, కండరాల పెరుగుదల కోసం ప్రయత్నించే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలో ఉండే కొన్ని విటమిన్లు మరియు ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడుతుంది. సగ్గుబియ్యం ఒక ఆరోగ్యకరమైన , పోషకమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే, మితంగా తీసుకోవడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే సగ్గుబియ్యం తీసుకోవడం ఉత్తమం..

## ఎముకల పుష్టి ఈ ఆహారాలతో... నిర్లక్ష్యం చెయ్యొద్దు!



ప్రతి మనిషి శరీరంలోను ఎముకలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. మన ఎముకలు దృఢంగా ఉంటేనే మనం దృఢంగా కనిపిస్తాం. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం లెవెల్స్ తగ్గడంతో ఎముకలు పట్టుత్వాన్ని కోల్పోతాయి. ఎప్పుడు దృఢమైన ఎముకలు ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక ఎముకలు దృఢంగా ఉండాలంటే ఏం చేయాలి? ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఎముకలు ధృడంగా ఉండాలంటే ఇలా చెయ్యండి ఎముకలు దృఢంగా ఉండడం కోసం మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. మన జీవనశైలి అలవాట్లు మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఎముకలు ఉండాలంటే ఆకుకూరలు కూరగాయలు తినడం మాత్రమే కాకుండా పాలు తాగడం మంచిది. పాలల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలల్లో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి కాబట్టి ఇవి మన ఎముకలను దృఢంగా ఉంచడానికి సహాయపడతాయి. ఎముకల బలం కోసం ఇవి తినండి ఎముకలు దృఢంగా ఉండాలంటే మన ఆహారంలో నువ్వులను కూడా ఒక భాగంగా చేసుకోవడం మంచిది. నువ్వులలో పాలకంటే అదనంగా 13% ఎక్కువ క్యాల్షియం ఉంటుంది. 100 గ్రాముల నువ్వులలో 1450 గ్రాముల కాల్షియం ఉంటుంది. అటువంటి నువ్వులను ప్రతిరోజు ఒక గుప్పెడు తింటే మన శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. ఇది మన ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఎముకల బలానికి ప్రోటీన్ ఎముకలు దృఢంగా ఉండాలంటే మనకు కావాల్సినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు 50% ఎముక ప్రోటీన్ తోనే తయారవుతుంది. చాలామంది తక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కూడా క్యాల్షియం సమస్య వస్తుంది. ఎముకలు బలంగా ఉండడానికి తగినంత ప్రోటీన్ తీసుకుంటే మంచిది. అలాగే ఉడకబెట్టిన గుడ్లు మన ఆహారంలో భాగంగా ఉండేలాగా చూసుకోవాలి. ఉడకబెట్టిన కోడి గుడ్లు కూడా ఎముకల బలానికి బాగా దోహదం చేస్తాయి. బరువు తగ్గటం కోసం చీట్ కోడ్స్.. మీరూ ట్రై చెయ్యండి! ఎముకల ఆరోగ్యానికి డ్రై ఫ్రూట్స్ అంతేకాదు ఎముకలు బలంగా ఉండాలంటే డ్రై ఫ్రూట్స్ ని కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకోవాలి. జీడిపప్పు, బాదం పప్పు, వాల్నట్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉంటాయి. కనుక మనం దృఢంగా ఉండాలంటే మన ఎముకలు పుష్టిగా ఉండాలి. ఎముకలు పుష్టిగా ఉండాలంటే తీసుకునే ఆహారంలోనూ పైన పేర్కొన్న వాటిని తీసుకుంటే మంచిది.

## వేసవిలో చర్మ సౌందర్యం కోసం చెయ్యాల్సిందిదే!!


వేసవికాలం రానే వచ్చింది. వేసవికాలం చెమట, చిరాకుతో చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎండలో బయటకు వెళ్లి వచ్చినవారు చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి? చర్మ సంరక్షణ కోసం ఏం చేయాలి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చర్మ సంరక్షణ కోసం ఇలా చెయ్యండి వేసవికాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చర్మాన్ని కాపాడుకోవాలి అని భావించేవారు సూర్యుని ఎండకు నేరుగా గురికాకుండా ఉండాలి. బయటకు వెళ్ళినప్పుడు సన్ స్క్రీన్ లోషన్స్ ఉపయోగించాలి. క్యాప్, గొడుగు, సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి. అంతేకాదు ఎండాకాలం చర్మ సంరక్షణ కోసం తరచూ నీటిని తాగాలి. శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. వేసవికాలం చర్మాన్ని కాపాడుకోవాలంటే ఇవి తప్పనిసరి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యానికి తేలికపాటి మాయిశ్చరైజర్స్ ఉపయోగించాలి. చల్లని నీళ్లతో స్నానం చేయాలి. ఎండాకాలం రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కోవాలి. చెమట ఎక్కువగా పడుతున్న వారు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి. వదులుగాను ఫ్రీగానూ ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఇక ఎండాకాలంలో జిడ్డు,కారం ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ ఆహారాలతో చర్మ సంరక్షణ విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. తాజా పండ్లను, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. ఇక రసాయనాలు ఎక్కువగా ఉండే సౌందర్య సాధనాలను ఉపయోగించకూడదు. చర్మానికి సరిపడే ఉత్పత్తులను మాత్రమే చర్మ సంరక్షణ కోసం వాడాలి. ఇక ఎండాకాలంలో ముఖం మీద వచ్చే మొటిమలను గిల్లటం, నొక్కటం వంటివి చేయకూడదు. అవి సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.



# మార్కెట్


## వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. 23వేలకు చేరువలో నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య మార్కెట్లు ఉదయం సానుకూలంగా మొదలయ్యాయి. బ్లూ-చిప్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు మార్కెట్‌పై ఒత్తిడిని కలిగించాయి. ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌కు దన్నుగా నిలిచాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,473.17 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 75,201.48 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 75,568.38 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 147.79 పాయింట్లు పెరిగి.. 75,449.05 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 పాయింట్లు పెరిగి 22,907.60 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,894 షేర్లు లాభాలను నమోదు చేశాయి. 988 షేర్లు క్షీణించగా.. మరో 110 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో అత్యధికంగా శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అపోలో హాస్పిటల్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్ప్ లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఐటీసీ, ఇన్ఫోసిస్, బ్రిటానియా ఇండస్ట్రీస్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2 శాతానికిపైగా పెరిగాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, క్యాపిటల్ గూడ్స్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, మీడియా, మెటల్, పవర్, సీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 2.8 శాతం దాకా పెరిగాయి.



## క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్ ఇచ్చిన ఎస్‌బీఐ..!

ఈ కార్డుల రివార్డు పాయింట్లలో భారీగా కోత..! ప్రస్తుతం కాలంలో క్రెడిట్‌కార్డులు భారీగా వాడుతున్నారు. బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు సైతం పెద్ద మొత్తంలో కార్డులను జారీ చేస్తున్నాయి. క్రెడిట్‌కార్డులతో ప్రయోజనాలు ఉండడంతో చాలామంది తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే, బ్యాంకులు క్రికెట్‌కార్డులకు సంబంధించిన రూల్స్‌ను మారుస్తుంటూ వస్తుంటాయి. మారిన ఈ రూల్స్ త్వరలోనే అమలులోకి రానున్నాయి. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్‌కార్డుల యూజర్లకు షాక్ ఇచ్చింది. తాజాగా బ్యాంకు క్రెడిట్ కార్డు రూల్స్‌ను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన కార్డులపై రివార్డు పాయింట్లలో భారీగా కోత విధించింది. స్విగ్గీ, ఎయిర్ ఇండియా టికెట్ల బుకింగ్‌లపై రికార్డుల్లో కోత విధించింది. ఎస్‌బీఐ సింప్లీక్లిక్ క్రెడిట్ కార్డ్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్, ఎయిర్ ఇండియా సిగ్నేచర్ కార్డ్



హోల్డర్స్‌కు ఏప్రిల్ నుంచి రానున్న రివార్డుల్లో కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ జారీ చేస్తున్న ప్రముఖ క్రెడిట్ కార్డుల్లో సింప్లీ క్లిక్ కార్డ్ ఒకటి. ప్రస్తుతం ఈ కార్డ్ యూజర్స్ ఇప్పటి వరకు స్విగ్గీలో లావాదేవీలపై 10 రివార్డులు పొందుతూ వచ్చారు. ఇక ఏప్రిల్ నుంచి 5%ఇ% మాత్రమే రివార్డు పాయింట్లు అందనున్నాయి. అయితే, అపోలో, బుక్ మైషో, క్లియర్ ట్రిప్, డామినోస్, మింత్రా, నెట్‌మెడ్స్, యాత్ర ప్లాట్‌ఫామ్స్ తదితర ఆన్‌లైన్ కొనుగోళ్లకు మాత్రం గతంలో మాదిరిగానే 10 రివార్డు పాయింట్స్ వస్తాయని చెప్పింది. ఇక ఎయిర్ ఇండియా ప్లాటినం కార్డు హోల్డర్స్‌కు ఎయిర్ ఇండియా టికెట్ బుకింగ్స్‌పై ప్రతి రూ.100కి 15 రివార్డు పాయింట్లు వచ్చేవి. ఎయిర్ ఇండియా మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా కొనుగోళ్లకు రివార్డ్స్ వర్తించేవి. తాజాగా ఏప్రిల్ నుంచి కేవలం 5 రివార్డు పాయింట్లు మాత్రమే రానున్నాయి. ఎయిర్ ఇండియా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు ప్రస్తుతం ఎయిర్ ఇండియా టికెట్‌ను బుక్ చేస్తు ప్రతి రూ.100కు 30 రివార్డు పాయింట్లు ఇస్తుంది. నెలాఖరు నుంచి రూ.100కి కేవలం పది రివార్డు పాయింట్లు మాత్రమే ఇవ్వనున్నది. రూల్స్‌కు మార్పు గురించి ఎస్‌బీఐ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

## భగ్గుమంటున్న బంగారం..

### అంతర్జాతీయ మార్కెట్‌లో 3వేల డాలర్లు దాటిన పసిడి..!

బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇటీవల కాలంలో వరుసగా పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 3వేల డాలర్లు దాటింది. ప్రస్తుతం ఔన్సుకు 3040 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. పసిడి ధర ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. మధ్యప్రాశ్చంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య విధానాలకు సంబంధించిన అనిశ్చిత కారణంగా పెట్టుబడిదారులు బంగారంపై ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో డిమాండ్ పెరగడంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన మనీష్ మోదీ మాట్లాడుతూ.. ప్రపంచ వాణిజ్య యుద్ధం భాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని.. ఫలితంగా బంగారం డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందన్నారు. గత 210 రోజుల్లో బంగారం ధర ఔన్స్‌కు 2500 డాలర్ల నుంచి 3వేల డాలర్లకు పెరిగింది. సాధారణంగా ఈ స్థాయిలో పసిడి ధర పెరిగేందుకు దాదాపు 1,700 రోజుల సమయం పడుతుంది.



కానీ, ప్రస్తుతం ఊహించని విధంగా పెరుగుదల కనిపించింది. బంగారం ధరలు స్వల్పంగా తగ్గవచ్చని.. కానీ భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితి, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల కోతలు, యూఎస్ డాలర్ బలహీనపడడం కారణంగా పుత్తడిపై పెట్టుబడులు కొనసాగుతున్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ఇటీవల తెలిపింది. ఇక భారత్ మార్కెట్‌లో బంగారం ధరలు 10 గ్రాములకు రూ.91వేల మార్క్‌ని దాటాయి. కామా జ్యువెలరీ ఎండీ కాలిన్ షా మాట్లాడుతూ భారత్ 80శాతం బంగారాన్ని దిగుమతి చేసుకుంటుందని.. ఈ క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లోని ధరలు దేశీయ మార్కెట్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. గోల్డ్ ధర ఔన్స్‌కు 3100 డాలర్లు దాటే అవకాశం ఉందని.. భారత్‌లో రూ.91వేలు దాటుతుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్‌లో అస్థిరత నేపథ్యంలో పెట్టుబడిదారులు గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. 2025లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో రికార్డులు స్థాయిలో పెట్టుబడులు పెరిగాయి.

# అన్నవరం బస్టాండ్‌లో మంత్రి మండిపల్లి ఆకస్మిక తనిఖీ

కాకినాడ : అన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మహిళా ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం అమలుపై మహిళా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోందని మహిళలు ప్రశంసలు కురిపించారు. అన్నవరం బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాలపైనా మంత్రి ఆరా తీశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం అన్నవరం ఆర్టీసీ క్యాంటీన్‌ను సందర్శించారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందితో కలిసి అల్పాహారం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా ఉంటాం: జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,ఆగస్ట్20 : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విద్యార్థులు సూచించారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్‌రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నిరుద్యోగ యువత నుంచి భారీగా వసూళ్లు

## పోలీసుల అదుపులో ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకురాలు

విశాఖపట్నం : ఐరోపా దేశాల్లో ఆకర్షణీయ కొలువుల పేరిట విశాఖ, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి భారీగా వసూలు చేసిన ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకురాలిని విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కన్‌స్టలెన్సీని నమ్మి మోసపోయిన బాధితులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో వందల మంది ఉన్నారు. ఇందులో 15 మందిపైగా బాధితులు రూ.70 లక్షల మేర కోల్పోయామంటూ విశాఖ నగరంలోని గురుద్వారా పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విశాఖ పోలీసులు సెర్చ్ వారెంట్‌తో గురువారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడపలోని నిర్వాహకురాలు సౌజన్య ఇంటికి వెళ్లారు. పోలీసులు రావడం గమనించిన ఆమె ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఎంత ప్రయత్నించినా తెరవలేదు. అతికష్టంపై లోపలికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె ఇంట్లో ఉన్న బంగారం, వెండి, కొన్ని ఆస్తుల పత్రాలు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణాజిల్లా నుంచి ఆమెను విశాఖకు తీసుకు వస్తున్నారు. ఫ్లయింగ్ బోర్డర్స్ పేరుతో సౌజన్య, శ్రీనివాస్ దంపతులు ఓ కన్‌స్టలెన్సీ ఏర్పాటు చేశారు. విదేశీయుల పేరుతో ఫేక్ ఈ-మెయిల్స్ పంపి, కొన్ని నకిలీ ఇంటర్వ్యూలు చేయించి వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టి నిరుద్యోగులకు వల వేశారు. 'తమకు ఉద్యోగాలు వచ్చాయంటూ' సోషల్ మీడియాలో తన గ్యాంగ్‌తోనే కామెంట్లు పెట్టించారు. అది నిజమని నమ్మిన వందలాది మంది నిరుద్యోగులు ఐరోపా దేశాల్లో ఉద్యోగాలు అనగానే రూ.లక్షల్లో తెచ్చి చెల్లించారు. 750 మందిపైగా నిరుద్యోగుల నుంచి రూ.11.46 కోట్లు వసూలు చేసినట్లు కృష్ణాజిల్లా పరిధిలో పలుస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో సౌజన్య, శ్రీనివాసరావు దంపతులను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా విశాఖలో తెరపైకి వచ్చిన బాధితుల ఫిర్యాదుతో బెయిల్‌పై ఉన్న ఆమెను మరోసారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఈ బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# మత్స్యకారుడి ఆయూకీ కోసం గాలింపు ముమ్మరం

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

అమరావతి,ఆగస్ట్20 : సముద్రంలో గల్లంతైన మత్స్యకారుడు అప్పన్న ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు, కోస్ట్‌గార్డ్ సమన్వయంతో విస్తృతంగా గాలింపు చేపట్టాలని సూచించారు. ఈనెల 16న 8 మంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లగా.. సముద్ర తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల దూరంలో బోటు ప్రమాదం జరిగిందని, ఈ ఘటనలో అప్పన్న గల్లంతయ్యారని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన మత్స్యకారుల పరిస్థితిపైనా అనిత ఆరా తీశారు. గల్లంతైన అప్పన్నను క్షేమంగా గుర్తించి కుటుంబసభ్యుల వద్దకు చేర్చేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించాలని ఆదేశించారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి తెలిపారు.

# లే ఔట్‌లోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం

## ఫిర్యాదు కేసులో విచారణకు భూమన హాజరు

తిరుపతి,ఆగస్ట్20 : తిరుపతి మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత భూమన కరుణాకరరెడ్డి తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తిరుపతికి చెందిన వెంకటేశ్వర ప్రసాద్ ఫిర్యాదు ఆధారంగా ఈనెల 12న పోలీసులు కేసు నమోదు చేశారు. కరుణాకరరెడ్డితో పాటు ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి.. వ్యక్తిగత న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, తిరుచానూరు సీఐ సునీల్ కరుణాకరరెడ్డిని ప్రశ్నించారు. వైకాపా హయాంలో 2023 నవంబరు 4వ తేదీన కరుణాకరరెడ్డి, ఆయన అనుచరులు తిరుపతి రూరల్ మండలంలోని తనపల్లిలో తనకు చెందిన 7.91 ఎకరాల అప్రూవ్డ్ లేఅవుట్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశించి దశాబ్దాల కిందట నాటిన మామిడి, టేకు, జామ, నేరేడు చెట్లను కొట్టేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ భూమిలో నుంచి భూమన కుటుంబానికి చెందిన మామిడి తోటకు రోడ్డు వేసేందుకు యత్నించారని, అక్కడున్న తన మనుషులను బెదిరించారని వెంకటేశ్వర ప్రసాద్ వివరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తిరుచానూరు సీఐ సునీల్‌కు అందజేశారు. ఈనెల 12న బాధితుడు ఫిర్యాదు ఇవ్వగా అదేరోజు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై భూమన, ఆయన కుటుంబసభ్యులు హైకోర్టును ఆశ్రయించగా విచారణకు సహకరించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు కొనసాగించవచ్చని అధికారులకు సూచించింది. ఈ క్రమంలో భూ ఆక్రమణలకు సంబంధించి భూమనను పోలీసులు ప్రశ్నించారు.

# గాలింపు చర్యలు నిరంతరంగా కొనసాగుతుంది: అచ్చన్న



అమరావతి,ఆగస్ట్20 : అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి 'ముత్యాలమ్మ' బోటులో ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. ఒడిశాలోని పారాదీప్ తీరం వద్ద ఒక పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చే వరకు అన్ని మార్గాల్లోనూ సెర్చ్ ఆపరేషన్ ఆపే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ గాలింపు చర్యల కోసం ఏకంగా 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక ప్రత్యేక హెలికాప్టర్‌ను రంగంలోకి దించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గల్లంతైన బోటు వివరాలను మయన్మార్, పోర్ట్÷-లబెయిర్, బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ అధికారులకు కూడా పంపించామని, సరిహద్దు తీరప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కేంద్ర కోస్ట్‌గార్డ్, నేవీ అధికారులతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ నెల 24 తర్వాత కొత్త అధికారి బాధ్యతలు చేపట్టినప్పటికీ గాలింపు చర్యలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారి రక్షణకు అన్ని విధాలుగా కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## అధికారులకు సంజయ్ జాజు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్21 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.÷లంగాణలోని వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్ పో (ఇలునీబ)లను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్ఠించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సౌకర్యాలతో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్

## -మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి, ఆగస్టు : ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు, అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలో గుంటూరు జిల్లా తాడికొండలోని ఐఐటి నీట్ ఎక్సలెన్సీ సెంటర్ లో అదనపు భవనాల నిర్మాణం, విద్యార్థులకు సౌకర్యాల కల్పనపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ, నీట్ క్యాంపస్ నిర్మాణ నమూనాను మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... క్యాంపస్ లో అదనపు భవనాల నిర్మాణం, అంతర్గత రోడ్లతోపాటు వాకింగ్ ట్రాక్,బ్యాట్మింటన్ కోర్టు, కోకో కోర్టు, మల్టీపర్పస్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం ఉండేలా నిర్మాణాలు, ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని మంత్రి తెలిపారు. ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్ల ద్వారా పేద విద్యార్థులకు బంగారు భవితను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు.

# అరణ్యానికి సాంకేతిక రక్షణ కవచం

## అడవిలో ప్రతి కదలికపై నిఘాకు అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

## కర్ణాటక నమూనా అటవీ పరిరక్షణపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి

## ప్రతి అంగుళం అడవిని పరిరక్షించేందుకు ఆధునిక సాంకేతిక వ్యవస్థ

## ఈ-గస్తు తరహా మొబైల్ యాప్‌తో వ్యవస్థలో జవాబుదారీతనం

అమరావతి : కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న తరహా అత్యాధునిక సాంకేతిక పరిపాలనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతి అంగుళం అటవీ భూమిని సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న అరణ్యారామంలో కర్ణాటక తరహా అధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ వ్యవస్థ ద్వారా అడవుల మ్యాపింగ్‌తోపాటు పూర్తి స్థాయిలో వన్యప్రాణుల కదలికలు, అటవీ కార్యకలాపాలపై డిజిటల్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీశాఖ బృందం కర్ణాటకలో మూడు రోజులపాటు పర్యటించింది. కర్ణాటక అటవీ శాఖ అనుసరిస్తున్న ఐటీ విధానాలు, జీఐఎస్, మొబైల్ అప్లికేషన్లు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ తదితర వ్యవస్థలపై అధ్యయనం జరిపి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను పవన్ కళ్యాణ్ కి అందజేశారు. తమ పరిశీలనలు, కర్ణాటకలో విజయవంతమైన విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన కళ్యాణ్ కర్ణాటకలో సత్ఫలితాలు ఇచ్చిన పలు విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేయాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అడవిలో ప్రతి అణువును కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించే విధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు పట్ల శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆసక్తి కనబర్చారు. జియో-స్పేషియల్ డ్యాష్‌బోర్డ్, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, కెమెరా ట్రాప్‌ల ద్వారా వన్యప్రాణుల సంఖ్యపై ఎప్పటికప్పుడు విశ్లేషణ, అటవీ మార్గాల్లో ప్రయాణించే వాహనాల ట్రాకింగ్, గస్తీ పర్యవేక్షణ, అటవీ అగ్నిప్రమాదాలు, మానవ-వన్యప్రాణి ఘర్షణల పర్యవేక్షణ తదితర కార్యక్రమాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు అటవీ సరిహద్దులకు చట్టబద్ధమైన భద్రతగౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మార్గనిర్దేశకత్వంలో, అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ గారి నాయకత్వంలో ఇప్పటికే అటవీ సరిహద్దుల డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రంలో కూడా చేపట్టిన విషయాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు గుర్తు చేశారు. తద్వారా అటవీ సరిహద్దుల చట్టబద్ధతను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు హనుమాన్ ద్వారా ఇప్పటికే మానవ-వన్యప్రాణుల ఘర్షణల నివారణ, విశ్లేషణ వ్యవస్థలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఏఐ ఆధారిత ప్రమాద అంచనా వ్యవస్థలు, వన్యప్రాణుల సంచారానికి సంబంధించిన డ్యాష్‌బోర్డులు సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు.కర్ణాటకతో పరస్పర సాంకేతిక సహకారంఇప్పటికే కర్ణాటక అటవీ శాఖతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధం వంటి పలు ఒప్పందాలు చేసుకున్నామని, పరస్పర సాంకేతిక సహకారం దిశగా అడుగులు వేయనున్నట్లు వివరించారు. అందుకోసం ఇరు రాష్ట్రాల అటవీశాఖల ఆధ్వర్యంలో సంయుక్త సాంకేతిక వర్క్‌షాప్‌లు, పత్రాల మార్పిడి, అవసరం ఉన్న చోట సోర్స్ కోడ్ భాగస్వామ్యం, జీఐఎస్‌లో ఉత్తమ విధానాల మార్పిడి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌కు సంబంధించి వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆదాని డేటా సంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

## రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం

అమరావతి,ఆగస్ట్20 : ఏపీలో డేటా సెంటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదానీ ఇన్ఫా ప్రతిపాదనలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి సంబంధించిన విక్రయ ఒప్పందాల్లో మార్పులకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదానీ ఇన్ఫా అనుబంధ సంస్థలైన విశాఖ హైపర్‌స్కేల్, మెగా, రాంబిల్లి డేటా సెంటర్ పార్కులకు సవరించిన నిబంధనలు వర్తించనున్నాయి. రాష్ట్రంలో డేటా సెంటర్ల ద్వారా భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో విదేశీ వాణిజ్య రుణాలు పొందేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. భూ కేటాయింపు రద్దు నోటీసులు జారీ చేయడానికి ముందు సంస్థలకు 30 రోజుల సమయం ఇచ్చేలా ఒప్పందంలో సవరించింది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5.84 ఎకరాల భూమిని అదానీ సంస్థకు లీజుకు కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నారు. దేవాదాయ శాఖ భూములకు వర్తించే లీజు రేట్ల ప్రకారం, ఎస్ఆర్ఓ విలువలో 3 శాతం చొప్పున లీజు రేటును నిర్ణయించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. జీఎస్టీ ఆదాయం రాష్ట్రానికే వచ్చేలా డేటా సెంటర్ నిర్మాణాలు, సరఫరాదారులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# ఉయ్యూరులో డయేరియా లేదు

## ఆస్పత్రిని సందర్శించిన మంత్రి నారాయణ

విజయవాడ,ఆగస్ట్21 : ఉయ్యూరులో డయేరియాపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారంటూ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా బాధితులను ఆయన పరామర్శించారు. అలాగే స్థానిక 5వ వార్డులో డయేరియా సోకిన ప్రాంత ప్రజలతో ఆయన మాట్లాడి.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో 9 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఉయ్యూరుతో పాటు పరిసర గ్రామాల్లో మొత్తం 11 మంది డయేరియాతో ఆసుపత్రిలో చేరారని వివరించారు. కేవలం ఆరుగురు మాత్రమే ఉయ్యూరు మున్సిపాల్టీ పరిధిలో ఉన్నారని పేర్కొన్నారు. వీరందరి ఆరోగ్యం నిలకడగా ఉందని స్పష్టం చేశారు. అయితే ఓ వ్యక్తి ఆగస్టు 17వ తేదీన గుండెపోటు సమస్యతో ఆసుపత్రిలో చేరి మృతి చెందారని మంత్రి నారాయణ తెలిపారు. ఆ వ్యక్తి మృతికి, డయేరియాకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేసే నీటి లైన్‌కు, ఇతర గ్రామాల్లోని నీటి సరఫరా లైన్లకు సంబంధం లేదని వివరించారు. డయేరియాకు కారణం మున్సిపల్ పైప్ లైన్ కాలుష్యమా?.. లేక ఆర్వో ఎ÷-లాంట్ల సమస్యా? అనేది తేలాల్సి ఉందని అన్నారు. ప్రాథమిక పరీక్షల ప్రకారం తాగు నీటిలో ఎలాంటి బ్యాక్టీరియా లేదని తేలిందని మంత్రి నారాయణ వివరించారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లోని పాత పైప్‌లైన్లను మారిస్తున్నామని చెప్పారు. ఉయ్యూరుకు రూ. 98 కోట్లతో అమృత్ 2.0 కింద పనులు చేపడుతున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. మంత్రి నారాయణ వెంట ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, జేసీ నవీన్ ఉన్నారు.

# శ్రీశైలంలో వైభవంగా వరలక్ష్మీవ్రతాలు

## భారీగా తరలివచ్చిన భక్తులు

శ్రీశైలం,ఆగస్ట్21 : శ్రీశైలం మహా క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. రెండో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి ఉత్తర భాగంలోని చంద్రావతి కల్యాణ మండపంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను జరిపారు. వేదికపై వరలక్ష్మీదేవి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి ఉభయ దేవాలయాల అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతాల్లో 1500 మంది మహిళలు పాల్గొని వ్రతాలు నిర్వహించారు. ప్రతి భక్తురాలికి విడివిడిగా కలశాలు ఏర్పాటు చేయించి, శాస్త్రోక్తంగా వ్రతాలను జరిపించారు. వ్రతాల్లో పాల్గొన్న మహిళలకు శేష వస్త్రాలుగా చీర, రవిక, గాజులు, ప్రసాదాలను ఆలయ ఈవో శ్రీనివాసరావు అందజేశారు. వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# కడప ఎంపి అవినాశ్ రెడ్డి ఇంట్లో 24 లక్షలు సీజ్

## లెక్క చూపని నగదుగా గుర్తించిన ఇడి


కడప,ఆగస్ట్21 : కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్క చూపని రూ.24 లక్షలు సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం అధికారిక ప్రకటన చేసింది. ఎంపీ నివాసంలో రెండు బ్యాంక్ లాకర్ల తాళాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. నెల రోజుల ముందే వివేకా హత్యకు కుట్ర జరిగిందని దస్తగిరి వెల్లడించారని గుర్తు చేసింది. హత్య కోసం దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి రూ.40 కోట్లు ఆఫర్ చేశారని పేర్కొంది. రూ.40 కోట్లలో వాటాగా రూ.5 కోట్లు.. దస్తగిరికి ఇస్తానని ఎర్ర గంగిరెడ్డి ప్రలోభపెట్టారని ఈడీ చెప్పింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, చార్జ్‌షీట్లు ఆధారంగా ఇఅఎఖీ నమోదు చేసినట్లు తెలిపింది. కేసు నమోదు చేశామని ఈడీ వివరించింది. ఈ సోదాల్లో నేరానికి సంబంధించిన.. కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలు సీజ్ చేశామని ఈడీ స్పష్టం చేసింది. హైదరాబాద్, కడప నగరాల్లోని మొత్తం ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు ఈడీ వివరించింది.



# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీ భోర్సే

## వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి.దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.




# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ


టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.







# నటి షావుకారు జానకి మృతి

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com